TIMES OF VARTHA (21-01-24)fF_times of varha main (13-2).qxd 1/21/2024 6:21 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 21 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 197 | పేజీలు 08 | వెల : 6/-



# పులి కోసం బోను సిద్ధం

**100 మీటర్ల గొయ్యితీసి..బీఆర్ఎస్‌ను పాతిపెడతా!**

**ఆ పార్టీకి బుద్ధి రాలేదు: సీఎం రేవంత్‌రెడ్డి**

**పులి బయటికి వస్తుందంట.. బోను, వల సిద్ధంగా ఉన్నాయి**

**నా పోటీ ప్రపంచంతో దివాలా తీసిన దద్దమ్మలతో కాదు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను బొక్కబోర్లాపడేసి బొక్కలిరగ్గొట్టినా బుద్ధి రాలేదని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఆనవాళ్లు లేకుండా 100 మీటర్ల గొయ్యి తీసి పాతిపెడతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఎన్నికల్లో మీరో, మేమో చూసుకుందామని సవాల్ చేశారు. పులి బయటికి వస్తోంద ంటూ బీఆర్ఎస్ వాళ్లు మాట్లాడుతున్నారని.. దాని కోసమే ఎదురుచూ స్తున్నానని, తమ దగ్గర బోను, వల ఉందని వ్యాఖ్యానించారు. బ్రిటన్ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి శుక్రవారం లండన్‌లో నిర్వహించిన 'ఇండియా డయాస్పోరా ఆర్గనైజేషన్స్ మీట్'కు ముఖ్య అతిథిగా హాజ రై ప్రసంగించారు.

"దేశ సరిహద్దు దాటిన తర్వాత రాజకీ యాలు మాట్లాడొద్దని, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలనుకుని బయలుదేరాను. కానీ ఈ నాలుగు రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న చర్చ లు.. తండ్రీకొడుకులు, అల్లుడు కలసి ప్రజలెన్ను కున్న ప్రజా ప్రభుత్వం మీద చేస్తున్న దాడులను చూశాక.. లండన్ గడ్డమీద రాజకీయ అంశాలు మాట్లాడదల్చుకున్నా. మంచి పనులకు ఎవరు పునాదిరాయి వేసినా.. వాటిని కొనసాగించ డానికి నాకు గానీ, మా ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు. కానీ కొందరు తమ కుటుంబం కోసం రాష్ట్రాన్ని పణంగా పెట్టి, లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేశారు. పైగా ఈ రోజు అవినీతి గురించి చర్చే జరగొద్దన్నట్టు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించవద్దన్నట్టు మాట్లాడుతున్నారు.

## ప్రపంచంతో పోటీ పడతాం..

మేం సుపరిపాలన వైపు రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతో అందరినీ సమన్వయం చేసుకుని ముందుకెళుతుంటే కొందరు ఓర్వలేకపో తున్నారు. నేను సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, సామాన్య కార్యకర్తగా మొదలుపెట్టి 20 సంవత్సరాల్లో ముఖ్యమంత్రి హోదాకు చేరుకున్నా. ఇది ఆషామాషీగా రాలేదు. అయ్యనో, తాతనో ఇస్తే రాలేదు. నేను అయ్య పేరు చెప్పుకుని మంత్రి అయ్యి, విదేశీ పర్యటనల పేరు మీద విలాస జీవితం గడపడానికి రాలేదు. రాష్ట్ర అభివృద్ధిని మనసులో పెట్టుకుని వచ్చా. పక్క రాష్ట్రాలతో పోటీపడాలన్న ఆలోచన కాదు నాది. ఈ ప్రపంచంతోనే పోటీపడే ఆలోచన. ప్రపంచంతో పోటీపడే యువత, హైదరాబాద్ నగరం, ఐటీ మేధావులు, జీనోమ్ వ్యాలీ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ, ఫార్మా

మిగతా 7లో..

# కరెంటు బిల్లులు కట్టొద్దు

**అధికారులు అడిగితే సీఎం మాటలు గుర్తు చేయండి**

**ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన**

**రేవంత్ ఓ అహంకారి, కాంగ్రెస్‌కు ఓ ఏక్‌నాథ్ షిండే అంటూ ఎద్దేవా**

**ఆయనలాంటి వారిని వేల మందిని చూశామంటూ ఆగ్రహం**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గృహజ్యోతి పథకం కింద ప్రజలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామంటూ కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందనీ అందువల్ల ఈనెల (జనవరి)లో ఎవరూ కరెంటు బిల్లులు కట్టొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అధికారులెవరైనా వచ్చి బిల్లుల గురించి అడిగితే, ఎలక్షన్లలో సీఎం రేవంత్ చెప్పిన మాటలను వారికి గుర్తు చేయాలంటూ కోరారు. 'ఉచిత విద్యుత్తును అమలు చేయకపోతే మా నాయకురాలు సోనియా గాంధీయే బిల్లులు కడతారు' అంటూ సీఎం మొన్నటి ఎన్నికల్లో చెప్పారనీ, ఇప్పుడు అవే మాటలను తిరిగి కాంగ్రెస్‌కు వినిపించాలంటూ ఆయన ఎద్దేవా చేశారు. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా శనివారం తెలంగాణ భవన్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలనుద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, సీఎం రేవంత్‌పైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'బీఆర్ఎస్‌ను వంద మీటర్ల లోతులో బొంద పెడతామని సీఎం మాట్లాడుతున్నారు.. ఈ సంగతిని పక్కనబెట్టి ముందు మీరు వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను అమలు చేయండి' అని హితవు పలికారు. రేవంత్ అహంకారంతో మాట్లాడుతున్నారనీ, అలాంటి వారిని బీఆర్ఎస్ తన ప్రస్థానంలో కొన్ని వేల మందిని చూసిందని వ్యాఖ్యానించారు. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీ అంటూ అనేక మంది తమ పార్టీని అవమానించారనీ, కానీ రెండున్నర దశాబ్దాలుగా నికరంగా నిలబడి, రేవంత్ లాంటి అనేక మందిని అది మట్టికరిపించిందని హెచ్చరించారు. తెలంగాణ జెండా (బీఆర్ఎస్)ను ఎందుకు బొందపెడ్తవ్..? తెలంగాణను తెచ్చి, అభివృద్ధి చేసినందుకా..? మీ దొంగ హామీలను ప్రశ్నించినందుకా..? అని నిలదీశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పోయాయనీ, రానున్న పార్లమెంటు తర్వాత కూడా అవి ఇదే రకంగా వ్యవహరిస్తాయని విమర్శించారు. కాంగ్రెస్‌కు రేవంత్ ఒక ఏకనాథ్ షిండేలా మారటం ఖాయమని చురకలంటించారు. ఆయన రక్తమంతా బీజేపీదేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ ఒక చోటా మోడీలా మారిపోయారు, గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన ఆయన ఇప్పుడు రోజూ అదే అదానీ వెంట పడుతున్నారని విమర్శించారు. డబుల్ ఇంజిన్ అంటే అదానీ, ప్రధాని అని పేర్కొన్న సీఎం ఇప్పుడు వారికి ట్రిపుల్ ఇంజిన్‌గా మారారని దుయ్యబట్టారు. స్విట్జర్లాండ్‌లో అదానీ, రేవంత్ అలరు బలరు చేసుకున్నారని అన్నారు. వారి ఒప్పందాల అసలు లోగుట్టును బయటపెట్టాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

మిగతా 7లో..

# భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు?

8లో..

వరుస సెలవుల ముందు రాజీనామా అస్త్రాలను విసిరిన



# మేడిగడ్డ డిజైన్‌లోనే లోపం

**స్పష్టం చేస్తున్న ప్రాథమిక సమాచారం**

**కౌన్సిల్‌లోనే నీటి కేటాయింపులపై నిర్ణయం :**

**మంత్రులు భట్టి, ఉత్తమ్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణానది పై ఉన్న ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు ఈ ప్రభుత్వం అప్పగించలేదని మంత్రులు భట్టి, ఉత్తమ్ తెలియజేశారు. అ న్ని ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ జరగాలన్నారు. కేసీఆర్ సిఎం గా ప్రమాణస్వీకారం చేసిన తరువాతనే సీలేరు, 7 మం డలాలు తెలంగాణ ప్రాంతం నుంచి పో గొట్టుకున్నామన్నారు. కేసీఆర్‌కు మోడీకి మధ్య ఎలాంటి సంబంధాలు ఉన్నాయో తెలియవు, మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రేమ తప్ప ఏమి వద్దు అని కేసిఆర్ అ న్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేసిందని , దోచుకుతిన్నదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం డిజైన్‌లోనే లోపం ఉందని ప్రా థమికంగా సమాచారం వచ్చిందన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 38వేల కోట్లు వ్యయపు అంచనాలతో మొత్తం 16లక్షల ఎకరాలకు సాగునీరందించేలా వ్యాప్కో సంస్థ డిజైన్ చేసిందని తెలిపారు. ప్రభుత్వం రీడిజైన్ పేరుతో రూ. 94వేల కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని అం దించిన ఆయకట్టు 40వేల ఎకరాలు మా త్రమేనని వివరించారు. కౌన్సిల్ సమావేశంలో సిఎంల స్థాయిలో జరిగే భే టీలో నీటి కేటాయింపులపై చర్చలు జరుగుతాయని, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వద్ద జరిగిన చర్చల్లో కూడా కేంద్రం ఇదే విషయం తెలిపిందని డిప్యూటీ సిఎం భట్టి పేర్కొన్నారు.

# మేడారం జాతరకు మరో రూ.30 కోట్లు

**జీవో 59 పేరిట ప్రభుత్వ భూముల కబ్జా.. చర్యలకు మంత్రుల ఆదేశం**

**కాళోజీ కళాక్షేత్రం మూడు నెలల్లో పూర్తి.. కరెంటు బిల్లులు త్వరలోనే మాఫీ**

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి**

**సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మేడారం జాతరను ఘనంగా నిర్వహించడానికి ఇప్పటికే రూ.75 కోట్లను విడుదల చేశామని, త్వరలో మరో రూ.30 కోట్లను మంజూరు చేయనున్నట్టు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హన్మకొండ పట్టణంలోని కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితోపాటు మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, విప్ డాక్టర్ రామచంద్రునాయక్, జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు మాస్టర్‌ప్లాన్ కోసం సేకరించిన భూములు, వేసిన రోడ్లతో పాటు కాళోజీ కళాక్షేత్ర పనులనూ స్వయంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 21-01-2024



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



### ప్రత్యేక ఓటర్ల నమోదు తీరుతెన్నుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్


ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ ల పరిధిలో క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించారు. డిచ్పల్లి మండలంలోని ఖిల్లా డిచ్పల్లి, బీబీపూర్, ధర్పల్లి మండలం రామడుగు పాఠశాలల్లో గల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు, జాబితా నుంచి పేర్ల తొలగింపు, మార్పులు-చేర్పుల కోసం చేపడుతున్న చర్యలు, అనుసరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకుని, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తిస్తూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించాలని బీ.ఎల్.ఓలకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ఎంత మంది కొత్త ఓటర్లు పేర్లు నమోదు చేసుకున్నారు, ఈ కార్యక్రమం గురించి ముందస్తుగా గ్రామాలలో టాంటాం ద్వారా ప్రజలకు సమాచారం తెలియజేశారా, మృతి చెందిన ఓటర్ల పేర్లను విచారణ జరిపిన పక్కాగా నిర్ధారణ చేసుకున్న మీదట జాబితా నుంచి తొలగించారా, ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన నిర్ణీత దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, యువ ఓటర్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. 18 ఏళ్ళు నిండిన వారందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ప్రత్యేక నమోదు కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ఏ ఒక్కటి కూడా తప్పిపోకుండా వెంటదివెంట ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఓటరు తుది జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కలెక్టర్ వెంట సంబంధిత మండలాల తహశీల్దార్లు, బూత్ లెవెల్ సూపర్వైజర్లు, అధికారులు ఉన్నారు.

# గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు

### కొత్తబాది, సోమేశ్వర్, దేశాయిపేట్ లలో దర్జాగా దందా

### ఏరులై పారుతున్న మద్యం పక్కదారి పడుతున్న యువత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ మం డలంలోని ఆయా గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. కొత్తబాది సోమేశ్వర్, దేశాయి పెట్ గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతూ ఉ ండడంతో ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉ దయం నుంచి అర్ధరాత్రి వరకు గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడం గమనార్హం. దీంతో యువత పెడదారిన పడుతున్నారని ఆయా గ్రామాల మహిళలు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో సుమారు ఐదు నుంచి పది వరకు బెల్టు షాపులు కొనసాగుతూ ఉండడం శోచనీయం. ఉ దయం లేచిన మొదలు నుంచి బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా దందా కొనసాగుతుందని, రద్దీ ప్రదేశాల్లో సైతం బెల్ట్ షాపులు కొనసాగుతూ ఉండడంతో పలు గ్రామాలలో అనేక అవస్థలు ఎదురవుతున్నా కనీస చర్యలు చేపట్టేవారు కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు కూలీ నాలి పనులు చేసుకునేవారు కాసింత కూడబెడుకుందామని అనుకుంటున్న తరుణంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ఉండడంతో కష్టమంతా బెల్ట్ షాపులో పాలు చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు అర్ధరాత్రి వరకు కొనసాగుతూ ఉండడంతో గ్రామాల్లో తరచూ గొడవలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో కొనసాగుతున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు చేపట్టాలని అక్రమంగా కొనసాగుతున్న షాపులను మూసి వేయించాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### ఎక్సైజ్ సీఐ వివరణ :

ఈ విషయమై బాన్సువాడ ఎక్సైజ్ సీఐను వివరణ కోరగా ఎవరైనా ఫిర్యాదులు చేస్తే దాడులు చేస్తున్నామని, ఇప్పటికే అనేక కేసులు కూడా నమోదు చేశామని, ఎక్కడైనా బెల్ట్ షాపులు నడుస్తే దాడులు చేస్తామని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలుపుతామని వారి ఆదేశాల మేరకు నడుచుకుంటామన్నారు.

## నాచుపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



వికసిత్ భారత్ సంకల్పయాత్ర మహెూత్సవం లో భాగంగా శనివారం నర్సులాబాద్ మండలం రాములు గుట్ట తాండ, నాచుపల్లిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నమో టీమ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ నాగేళ్ల. సాయి కిరణ్,సాయి కుమార్, రాముల గుట్ట తండా గ్రామ సర్పంచ్ గోపాల్, నాచుపల్లి సర్పంచ్ సాయిలు, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రియాంక, బ్యాంక్ నోడల్ ఆపీసర్ రాహుల్ , ఐకెపి ఆఫీసర్ గంగాధర్, సిబ్బంది ఉజ్వల,గ్యాస్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్ సుధీర్, గ్రామా ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ గాండ్ల రఘు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం బీర్కూ ర్ ఎంపీపీ గాండ్ల రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిధిలో పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరుపై పిహెచ్సి వైద్యురాలు శ్రీలేఖను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది సేవా భావంతో విధులు నిర్వహించి నిరుపేద ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఆయన వెంట బీర్కూర్ పిహెచ్సి వైద్యురాలు శ్రీలేఖ, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు,ఉన్నారు.

## నిరుపయోగంగా తపాలా కార్యాలయం



టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట/మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన తపాలా కార్యాలయ భవనము పూర్తి అయ్యి ఆరు నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం తో ప్రారంభం కాలేదు. ప్రతి నెల పెన్షన్ కోసం వికలాంగులు, వృద్ధులు, మహిళ లు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెల్లి అద్దె భవనములో ఉ న్న పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షన్ తెచ్చుకుంటున్నారు. అధికారులు ఇకనైన నూతన భావనాన్ని ప్రారంభించి సేవాలాందించాలని కోరుచున్నారు.

## పేదరికానికేదీ కొలమానం..?

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తొమ్మిదేళ్ల వ్యవధిలో దాదాపు 25కోట్లమంది భారతీయులు పేదరికం కరకు కోరల నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన చర్చాపత్రం చాటుతోంది. 2013-14లో 29.17శాతంగా నమోదైన పేదరిక నిష్పత్తి 2022-23 నాటికి 11.28శాతానికి దిగివచ్చిందంటోంది. నిరుపేదల సంఖ్య తగ్గుదలలో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మెరుగ్గా రాణించాయనీ అది కితాబిచ్చింది. వెనకబడిన రాష్ట్రాల్లో పేదరికం వేగంగా క్షీణించడం అసమానతల తెగ్గోతకు దోహదపడుతుందనీ నీతి ఆయోగ్ విశ్లేషిస్తోంది! 2030 సంవత్సరం నాటికి ఆకలి బాధలకు తావులేని ప్రపంచాన్ని ఆవిష్కరించడం ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఒకటి. అటువైపు భారత్ వడివడిగా అడుగులు వేస్తున్నదని సంబరపడటంలో హేతుబద్ధత ఏమిటని ప్రశ్నిస్తున్న ఆర్థికరంగ నిపుణులెందరో- బహుముఖ పేదరికాన్ని మదింపు వేసిన విధివిధానాలపైనే అభ్యంతరాలు లేవనెత్తుతున్నారు. మానవాభివృద్ధి సూచీ క్రోడీకరణలో వ్యక్తి ఆదాయాన్ని కీలక ప్రాతిపదికగా సమితి పరిగణిస్తుంది. తలసరి రాబడిపై ఆధారపడి విద్య, ఆరోగ్యం, జీవన స్థాయీ ప్రమాణాలను లెక్కించి వ్యక్తుల వాస్తవిక స్థితిగతుల్ని నిగ్గుతేలుస్తుంది. ప్రభుత్వపరంగా కల్పిస్తున్న నిర్దిష్ట సదుపాయాల్ని అందుకోలేకపోతున్న పౌరుల శాతమెంతో బహుముఖ పేదరిక సూచీ (ఎంపీఐ) వెల్లడిస్తుంది. వాస్తవంగా దారిద్ర్య తీవ్రతకు అది అద్దం పట్టదంటున్న ఆర్థికవేత్తలు- పేదరిక నిష్పత్తికి ప్రత్యామ్నాయంగా ఎంపీఐ అంచనా వినియోగమే అసంబద్ధమంటున్నారు. జన్‌ధన్ యోజన, పోషణ్ అభియాన్, గరీబ్ కల్యాణ్ యోజన తదితరాలు దారిద్ర్యం కట్టడిలో ప్రధాన భూమిక పోషించాయన్నది నీతి ఆయోగ్ విశ్లేషణ. సుదృఢమైన వృద్ధిరేటు కొరవడిన తరుణంలో అంత్యోదయ పథకాలే ఎల్లకాలం ఆదుకోలేవు. పేదరికం తగ్గింపు అన్నది సర్కారీ గణాంకాల్లో కాదుబీ క్షేత్రస్థాయిలో సంభవించాలంటే- వృద్ధి, సంక్షేమం చెట్టపట్టాలు కట్టి సాగాల్సిందే! దారిద్ర్య రేఖ దిగువన కొరతల కొలిమిలో అలమటిస్తున్న జనరాశి ఎంతో నిగ్గుతేల్చడానికి అనుసరిస్తున్న విధివిధానాలను తప్పులతడకగా నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ లోగడ తూర్పారపట్టారు. దేశజనాభాలో 30శాతం వరకు బీదరికంలోనే మగ్గుతున్నారని 2014లో నిర్ధారించిన రంగరాజన్ కమిటీ నివేదిక- అంతకుముందు పాలకులు హోరెత్తించినవన్నీ కాకిలెక్కలేనని తేల్చేసింది. దేశంలో ఆకలితో నకనకలాడుతున్నవారి సంఖ్య 50 కోట్లని సక్సేనా కమిటీ వెల్లడించగా, 75కోట్లని అర్జున్‌సేన్ గుప్తా కమిటీ లెక్కకట్టింది. వాటిని ఇప్పటికీ ఎవరూ అధికారికంగా తోసిపుచ్చే వీల్లేదు. దేశవ్యాప్తంగా 81.35కోట్లమంది అన్నార్తులకు ఉచితంగా తిండిగింజల పంపిణీ కార్యక్రమాన్ని మరో అయిదేళ్లపాటు మోదీ ప్రభుత్వమే పొడిగించింది. ఇప్పటికీ వ్యవసాయం, చేనేత, లఘు పరిశ్రమలు వంటివి సంక్షోభం పాలబడి కునారిల్లుతున్నందువల్లే కోట్లాది జీవితాలు అర్ధాకలి, పస్తులతోనే గడుస్తున్నాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకున్న అంతర్జాతీయ క్షుద్బాధా సూచీలో భారత్‌కు 111వ స్థానం దక్కడం- దేశీయంగా ఆకలిమంటల ప్రజ్వలనాన్ని కళ్లకు కడుతోంది. 2018నాటికి దేశంలోని 19కోట్ల నిరుపేదల సంఖ్య 2022నాటికి 35కోట్లకు విస్తరించిందని ఆక్స్‌ఫామ్ నివేదిక స్పష్టీకరించింది. ఆకలిని, పోషకాహార లోపాల్ని దీటుగా ఎదుర్కోవడంలో 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విఫలమవుతున్నట్లు ఆమధ్య నీతి ఆయోగ్ స్వయంగా వెల్లడించింది. నిక్కచ్చిగా చెప్పాలంటే, 2011-12 తరవాత దేశంలో పేదరిక విస్తృతికి సంబంధించి నిర్దుష్ట సమాచారమేదీ అందుబాటులో లేదు. 2017-18లో చివరిసారి చేపట్టిన వినియోగ వ్యయ సర్వే ఫలితాలను ప్రభుత్వమే తోసిపుచ్చింది. సరైన కొలమానాలు లేని స్థితిలో నీతి ఆయోగ్ ఇప్పుడు వల్లెవేస్తున్నవన్నీ ఉజ్జాయింపు లెక్కలే. జాతీ య నమూనా సర్వే స్థానే పేదరిక అధ్యయనం నిర్వహించాలన్న పార్లమెంటరీ స్థాయీసంఘం సిఫార్సుకు మన్నన దక్కేదాకా- ఎవరేం చెప్పినా3 పుల్ స్టాప్ అవన్నీ కాకిలెక్కలే!

## ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో మూడవరోజు శనివారం యువజొత్సవాలు సందర్భంగా బాన్సువాడలోని అన్ని కళాశాలల నుండి విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నగర కార్యదర్శి హనుతేజ్.జోనల్ ఇన్చార్జిలు,ఆనంద్.స్పోర్ట్స్ ఇన్చార్జిలు రాకేష్ ,శివకుమార్. విద్యార్థి శక్తి ఇంచార్జ్లా నగేష్ తో పాటు ఏబీవీపీ కార్యకర్తలు అభిషేక్ ,సిద్ధార్థ్,అరవింద్, అజయ్, తదితరులు, పాల్గొన్నారు.

## పిల్లలపై సైబర్ పంజా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దేశవ్యాప్తంగా పిల్లలపై సైబర్ నేరాలు ఏటేటా పెరిగిపోతున్నాయి. బాలల్లో విజ్ఞానం, సృజనాత్మక త పెంపొందించడానికి దోహదపడాల్సిన డిజిటల్ ఉపకరణాలు వారికి ముప్పుగా పరిణమి స్తున్నాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేమి, ఉపాధ్యాయుల మార్గదర్శనం కొరవడటం వల్ల పిల్లలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొంటున్నారు.ప్రస్తుతం దేశీయంగా 12 ఏళ్లకు పైబడిన పిల్లలు రోజుకు సగటున ఆరు గంటల పాటు ఫోన్లకు అతుక్కుపోతున్నారని ఇటీవల ఒక అధ్యయనం వెల్లడించింది. ఇంట్లో ఉండే 90శాతం పిల్లలకు ఫోన్లు మినహా వేరే ధ్యాస ఉండటం లేదు. పన్నెండేళ్లలోపు పిల్లల్లోనూ చాలామంది ఎక్కువ సమయం ఫోన్లతో గడుపుతున్నారు. ఫలితంగా ఎందరో సైబర్ నేరాల బారిన పడుతున్నారు. ఇండియాలో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలెక్ట్రానిక్ ఉపకరణాలకు దూరంగా ఉంచే విషయాన్ని పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా అన్నం తినను అని మారాం చేసినా, లేదా పిల్లలను బుజ్జగించడానికి చాలా మంది తల్లిదండ్రులు వారికి ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు ఇస్తున్నారు. ఇలా పిల్లలు క్రమంగా స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లకు బానిసలవుతూ ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్నారు. ఆన్‌లైన్ గేములు ఆడుతున్నారు. వాటి మాటున నేరగాళ్లు వేధింపులకు, మోసాలకు తెగబడుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) లెక్కల ప్రకారం 2022లో పిల్లలపై సైబర్ నేరాలకు సంబంధించి 1,360 కేసులు నమోదయ్యాయి. గత నాలుగేళ్లలో ఇవి దాదాపు పన్నెండు రెట్లు పెరిగాయి. ప్రధానంగా ట్విటర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా, షేర్‌చాట్ తదితరాల్లోని డీపీలను తస్కరిస్తున్న సైబర్ నేరగాళ్లు వాటిని అసభ్యంగా మార్ఫింగ్ చేస్తూ ఆన్‌లైన్ వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారు. పిల్లల సామాజిక మాధ్యమాల ఖాతాలకు, ఫోన్లకు మెసేజీల్లో లింకులు పంపుతూ వారి తల్లిదండ్రుల ఖాతాల్లోని డబ్బును ఊడ్చేస్తున్నారు. తమ పిల్లలు టెక్నాలజీ, ఇంటర్‌నెట్‌ను సురక్షితంగా వినియోగించడం, వాటిని వాడే సమయంలో ముప్పు ఏర్పడితే ఎదుర్కొనే విధానంపై 48శాతం తల్లిదండ్రులకే అవగాహన ఉందని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వెల్లడించింది. ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో- మద్యం సేవించడం, ధూమపానం తదితరాలను గొప్పగా చూపుతూ పలువురు వీడియోలు పెడుతున్నారు. వాటిని చూసి పిల్లలు చెడు మార్గాలు పట్టే ప్రమాదం ఉంది. ఇలాంటివాటిపట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. బలవన్మరణాలు, స్వీయహాని చేసుకోవడం, అసాధారణ అలవాట్లకు సంబంధించిన సమాచారం యుక్తవయసు పిల్లల ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్ ఖాతాల్లో కనిపించకుండా చర్యలు చేపడతామని ఇటీవల మెటా (ఫేస్‌బుక్) సంస్థ ప్రకటించింది. ఈ నిర్ణయం హర్షణీయం. సామాజిక మాధ్యమాల్లో ఖాతా కలిగి ఉండే కనీస వయసును 21 సంవత్సరాలు లేదా పద్దెనిమిదేళ్లుగా నిర్దేశిస్తే మేలని కొద్ది నెలల క్రితం కర్ణాటక హైకోర్టు సూచించింది. దీని గురించి పాలకులుఆలోచించాలి.తల్లిదండ్రులు తమ పిల్లల ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో ఉంచకూడదు. అవసరమైన సందర్భాల్లో ఫొటోలను షేర్ చేసినా బంధువులు, మిత్రులకు మాత్రమే కనిపించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. యూట్యూబ్, ఇతర సోషల్ మీడియా యాప్‌లలో పేరెంటల్ సెట్టింగ్‌లలో మార్పులు చేయాలి. యూపీఐ పేమెంట్ పాస్‌వర్డ్‌లను పిల్లలకు చెప్పకుండా ఉండటం మేలు. అపరిచిత నంబర్ల నుంచి వచ్చిన మెసేజీలను తెరవవద్దని పిల్లలకు గట్టిగా సూచించాలి. పిల్లలు ఒంటరిగా కాకుండా తమ సమక్షంలోనే ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు వినియోగించేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. ముఖ్యంగా విజ్ఞానం, విద్యా సంబంధ విషయాలకే వాటిని వాడేలా చూడాలి. పిల్లలు గంటల తరబడి ఫోన్లకు అతుక్కుపోకుండా జాగ్రత్త వహించాలి. లేకుంటే వారిలో కంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. పిల్లలతో ఆన్‌లైన్ గేములు కాకుండా మైదానాల్లో, ఆరుబయట, పార్కుల్లో నిజమైన ఆటలు ఆడించాలి. దానివల్ల వారిలో శారీరక, మానసిక ఉల్లాసం నిండుతుంది. పాఠశాలల్లో విద్యా సంబంధ అవసరాలకు మినహా సామాజిక మాధ్యమాల్లో గడపడానికి, ఆన్‌లైన్ గేములు ఆడటానికి పిల్లలు ఫోన్లను వినియోగించకుండా ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నారులను వేధించే సైబర్ నేరగాళ్లకు సత్వరమే శిక్షలు పడేలా కేసుల విచారణను వేగవంతం చేయాలి.

## రిసెప్షన్‌లో పాల్గొన్న టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో బావర్చి జాఫర్ కుమారుని రిసెప్షన్లో టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజు పాల్గొని నూతన వరుణ్ణి ఆశీర్వదించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సీనియర్ నాయకుడు షేక్ అజీమ్ తోపాటు బావర్చిజాఫర్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మైనార్టీ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-01-2024
3

# క్రీడా ప్రాతినిధ్యాలతో ఒత్తిడిని జయించవచ్చు

**అడిషనల్ డీసీపీ గిరిరాజు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్







విధి నిర్వహణలో ఎన్నో విధాలుగా మానసిక ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టులు తరచూ ఏదో ఒక క్రీడాంశంలో ప్రాతినిధ్యం వహించడంతో ఆ ఒత్తిడిని జయించవచ్చు అని అడిషనల్ డీసీపీ గిరిరాజ్ సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వివిధ క్రీడా పోటీల్లో భాగంగా శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని పనులు ఉన్నప్పటికీ ఏదో ఒక క్రీడను ఎంచుకొని కొంత సమయాన్ని కేటాయించి దినచర్యలో ఒక భాగంగా అలవర్చుకోవాలన్నారు. దీంతో క్రీడా స్ఫూర్తితో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ విధంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ టోర్నీ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు మాట్లాడుతూ.. ప్రముఖ జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర స్మారకార్థం కొన్ని దశాబ్దాలుగా ఆయన పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా సంవత్సరం పొడుగునా ఆయా ప్రత్యేక సందర్భాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని అటువంటి ఆలోచన విధానాన్ని అదేవిధంగా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. విధి నిర్వహణలో కేవలం వార్తలకే పరిమితం కాకుండా మానసిక ఉల్లాసం కోసం స్నేహాను బంధాల కోసం తరచూ ఈ విధంగా క్రీడలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అతిధులుగా హాజరైన అడిషనల్ డీసీపీ గిరిరాజు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు చిరు జట్టు సభ్యులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి టోర్నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్, కోశాధికారి కోర్న సందీప్, నిర్వహణ కార్యదర్శి మండే మోహన్, నిర్వాహన కమిటీ సభ్యులు జెట్టి గోవిందరాజు, మహిపాల్, జర్నలిస్టులు చింతల గంగాధర్, బి. నర్సయ్య, పంచరెడ్డి శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ప్రమోద్ గౌడ్, భాను తేజ గౌడ్, అజ్మత్ ఖాన్, నరేంద్ర స్వామి, భాస్కర్ గౌడ్, హేమంత్, సిరిగాధ ప్రసాద్, మనోజ్ రెడ్డి, రాజ్ కుమార్, రతన్ రెడ్డి, సందీప్ గౌడ్, రవి చరణ్ రెడ్డి, గుండాజి శ్రీనివాస్, విజయ్ కుమార్ శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్

## క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మొదటి బహుమతి 20,000 పుష్ప టీం ఫ్రాం కురవి రెండో బహుమతి 15,000 మేగ్యా తండా స్పందన యూత్ గెలుచుకోగా బహుమతులు మేగ్యా తండా గ్రామ 6. వార్డ్ సభ్యులు బాదావత్ సురేష్ చేతుల మీదగా అందించారు యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యానికి పాటుపడాలని మేగ్యా తండా గ్రామ 6. వార్డ్ సభ్యులు బీ ఆర్ ఎస్ నాయకులు బాదావత్ సురేష్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బాదావత్ చిరంజీవి. శివ, కుమార్, మహేందర్, గణేష్, సతీష్, శోభన్, రాజేందర్, శ్రీకాంత్ శ్రీనివాస్ మురళి నరేష్, శివాజీ, రాంబాబు, లక్ష్మణ్, సీనియర్ నాయకులు. తార్య, మరియూ గ్రామస్తులు పాల్గొన్నారు

## అయోధ్య రాముడి దివ్య ఆశీస్సులు ఆర్టీసీ ఉద్యోగుల అందరిపై ఉండాలి

**డా" ఎ.వి.గిరిసింహారావు.**

**ప్రాంతీయ వైద్యాధికారి, ప్రజారవాణాసంస్థ,ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

అవిభక్త ఎపిఎస్ ఆర్టీసీలో ఖమ్మం రీజియన్ వైద్యాధికారిగా నియమితులై 1993 నుండి ఇప్పటి వరకు సుమారుగా ముప్పై సార్లు (కోవిడ్ సంవత్సరం మినహా) శ్రీరామనవమి సందర్భంగా ప్రతిసంవత్సరం వరుస క్రమం తప్పకుండా భద్రాచలంలో ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి సంస్థ ఉద్యోగులకు,భక్తులకు వైద్య సేవలందించే అవకాశం ఆర్టీసీ వైద్యాధికారిగా డాక్టర్ ఎ.వి.గిరిసింహారావు కు దొరకడం అనేది శ్రీరామచంద్ర స్వాముల వారి దివ్య ఆశీస్సులతో లభించిన గొప్ప అదృష్టంగా ఆర్టీసీ వైద్యాధికారి గిరిసింహారావు సంతోషం వ్యక్తం చేశారు. పవిత్ర గోదావరి మహాపుష్కరాల సందర్భంగా 2003,2015 సంవత్సరాలలో ప్రత్యేకంగా వైద్యశిభిరాలను నిర్వహించడం,దాదాపు 20 సార్లు ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలంలో వైద్య శిబిరాలను నిర్వహించే అవకాశం దొరకడం అనేది అనితర సాధ్యమైన దివ్యానుభూతిగా మిగిలిందని,శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి కరణాకటాక్షం లేకుండా ఇన్ని కార్యక్రమాలు నిర్వహించిడం అనేది సాధ్యం కాదని ఆర్టీసి ఖమ్మం ప్రాంతీయ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎ.వి.గిరిసింహారావు అన్నారు. అయోధ్య రాముడి దివ్య ఆశీస్సులు ఆర్టీసీ ఉ ద్యోగుల అందరిపై ఉండాలని,అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హరితహారం కార్యక్రమంపై జిల్లా అటవీ శాఖ అధికారులతో శనివారం కలెక్టర్ రాజర్షి షా సమీక్షించారు. హరితహారం కింద నిర్దేశించిన పనులను పూర్తి స్థాయిలో సాధించేదందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చెయ్యాలని 2025, 2026 వార్షిక సంవత్సరాలలో వివిధ శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను ముందుకు సాగాలని కోరారు.

## కోనాపూర్‌లో పెట్రోల్ పోసి హత్య చేసిన దుండగులు

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ శివారులో చెరువు వద్ద ఒక వ్యక్తి పై పెట్రోల్ పోసి గుర్తు తెలియని దుండగులు తగులపెట్టారు. మృతుడు జోగిపేటకు చెందిన చాకలి మల్లేశంగా గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు మల్లేశం ను కిడ్నాప్ చేసి హత్య చేసి ఇక్కడకు తీసుకవచ్చి తగులబెట్టినట్లుగా రామయంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తమ్మినేని వీరభద్రంని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఎ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరతమ్మినేని వీరభద్రం ని శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. తమ్మినేనికి అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యవంతుడై ప్రజాక్షేత్రం లోకి రావాలని అకాక్షించారు.

## రెబ్బవరంలో గ్రంథాలయం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - వైరా




హెల్పింగ్ హాండ్స్ కుటుంబ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఖమ్మం వాస్తవ్యులు కొంగర పురుషోత్తం రావు మరియు బిక్కసాని వెంకటరత్నమ్మ దంపతులు, బిక్కసాని వెంకటర త్నమ్మ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రెబ్బవరం గ్రామంలో పది లక్షల రూపాయలతో యువతకు, విద్యార్థులకు, పెద్దలకు మరియు బహుళ ప్రయోజనాల దృష్ట్యా గ్రంథాలయం ఏర్పాటు చేయటం గొప్ప శుభ పరిణామమని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి తెలియజేశారు. ఆదివారం ఉదయం గం. 9: 30 నమిషాలకు గ్రామంలోని పెద్దల సమక్షంలో ఈ గ్రంథాలయం అందుబాటులో తీసుకరానున్నట్లు తెలిపారు.పుట్టిన ఊరి మీద మమకారంతో విశ్రాంత ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బిక్కసాని వెంకటరత్నమ్మ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేయటం గొప్ప అభినందనీయమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మరికొందరికి స్ఫూర్తిదాయం కలగాలని, గ్రామంలో ఉన్నటువంటి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రముఖులు, యువత పెద్దలు హర్షం వెలిబుచ్చుతూ గ్రంథాలయం ఏర్పాటు చేసినటువంటి వెంకటరత్నమ్మ ని కొంగర పురుషోత్తం ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## అధికారులు బాధ్యతతో పనిచేయాలి.. ప్రజలకు అందుబాటులో ఉండాలి...

**గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన అంతా అవినీతి మయం....**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంతా అవినీతి మయమని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. శనివారం బోధన్,సాలురా మండలాల్లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పర్యటించారు.నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు అక్రమ దందాలు కొనసాగిస్తూ,కమీషన్లు దండుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని.నాయకులు ఎవరైనా సరే అనవసర రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధిని కోరుకోవాలన్నారు.రాష్ట్రాన్ని దోచుకుంది చాలక పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కేటీఆర్ ను ఉద్దేశించి హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లి తండ్రులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని భరోసా ఇచ్చారు.మాజీ సీఎం కేసీఆర్ పాఠశాల చైర్మన్ లకు గుత్తేదారు పనులను అప్పజెప్పి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు.నిజాం చక్కర కర్మాగారం పునః ప్రారంభించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని కొనసాగించి ఎక్కువ మొత్తంలో దిగుబడిని సాధించాలని సూచించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాహెర్,గడుగు గంగాధర్, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్ ,అధికారులు తహసీల్దార్ మల్లయ్య,ఎక్సైజ్ సీఐ రూప్ సింగ్, రూరల్ సీఐ, ఎస్ఐ లు శ్రీనివాస్ రాజు, నాగ్ నాథ్, సాలూర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందర్న రవి,సర్పంచ్లు బుయ్యాన్ చంద్రకళ,శ్రీనివాస్ రావు, సొసైటీ చైర్మన్ జనార్దన్, మాజీ జడ్పీటీసీ శారద శంకర్, అల్లే రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి గ్రామంలో శనివారం అయోధ్య రాముల వారి అక్షంతలు, ఆహ్వాన పత్రిక ఇంటింటికి పంపిణీ చేశారు. అలాగే ఈనెల 22వ తారీఖున ప్రాణ ప్రతిష్ట సందర్భంగా, సాయంత్రం ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి, ఆ బాల రామునికి స్వాగతం పలకాలని, ప్రతి ఇంటిపై కాషాయం జండా కట్టాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో జిన్నే అశ్విన్ ముదిరాజ్, లింగంపల్లి వేణు మోరపాక వినేష్, పార్థు, క్రాంతి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## నేనుసైతం సేవలు ఆదర్శప్రాయం

**మహబూబాబాద్ ఎఫ్.ఆర్.వో. కె. జోష్నాదేవి**

**స్థానిక అటవీశాఖకార్యాలయంలో సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

పర్యావరణ పరిరక్షణ కోసం నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని మహబూబాబాద్ ఎఫ్.ఆర్.వో. కె. జోష్నాదేవి అన్నారు. నేనుసైతం ఆద్వర్యంలో గత 16 సంవత్సరాల నుంచి విస్తృతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల చిత్రాలతో రూపొందించిన క్యాలెండర్ ను మహబూబాబాద్ అటవీశాఖ కార్యాలయంలో శనివారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సవ్యంగా కొనసాగుతుందని అన్నారు. ఈ వాస్తవంపై ప్రజలలో చైతన్యాన్ని నింపుతూ నేనుసైతం సంస్థ బాద్యులు తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణలో నేనుసైతం కుటుంబం మొత్తం అంకితభావంతో పని చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకై నడుం బిగించిన నేనుసైతం కుటుంబ సభ్యులకు మహబూబాబాద్ అటవీశాఖ సహకారం మెండుగా లభిస్తుందని హామీ ఇచ్చారు. నేనుసైతం నిర్వర్తిస్తున్న బాధ్యతను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతమ్మకు కొంతైనా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దీంతో భావితరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వగలుగుతామని అన్నారు. నేనుసైతం సంస్థ నిర్వాహకులు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ సుభాని, సలీమ, ఎఫ్.ఎస్.వోలు నవీన్ కుమార్, రాములు, ఎఫ్.బీ.వో వీరన్న, రాకేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-01-24)fF_times of varha main (13-2).qxd 1/21/2024 6:21 AM Page 4





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
21-01-2024



# అంతా..రామమయం..!

చిన్న గూడూరు గ్రామంలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు...!





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఈనెల 22వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య లో జరగనుంది. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన అక్షింతలను మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో హిందూ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి శనివారం ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి అయోధ్య రాముడి అక్షంతలను. ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ప్రచార పరిషత్ కమిటీ సభ్యులు భానోత్ రెడ్డి,గ్రామ వాలంటీర్ లు మాచర్ల నవీన్ కుమార్, ప్రతాపని వెంకన్న,ఇరుకుల రమేష్, శ్రీరాం నాగన్న,గాడిపెల్లి నర్సయ్య,కోణం రవి, వీర నారాయణ,జనార్ధన్,సత్య నారాయణ, మరియూ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందుత్వ వాదాన్ని చాటి చెప్పారు.

## పాల్వంచలో కేంద్రంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈనెల 24న అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం మాచారెడ్డి మండలం పాల్వంచ గ్రామంలో గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సిబ్బంది సౌందర్య మాట్లాడుతూ బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమంలో బాలికలకు ఎడ్యుకేషనల్, హెల్త్, విమెన్ ఎంపవర్మెంట్, జెండర్ ఈక్వాలిటీ, బాల్య వివాహాలు, స్కిల్ డెవలప్మెంట్, బి బి బి పి స్కీమ్స్ గురించి అవగాహన, మహిళా సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ శోభారాణి, గ్రామ సర్పంచ్ సునీత నారా గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సంతోష్, అంగన్వాడీ టీచర్లు, వివో లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలి

**16న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



కేంద్ర బిజెపి ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలని, ఫిబ్రవరి 16 అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. శనివారం శ్రీరాంపూర్ సీఐటీయు కార్యాలయంలో సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల సంయుక్త సమావేశం గోమాస ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తు, కార్పొరేట్ , మతోన్మాద , నయా ఉ దారవాద విధానాల వలన ప్రజలు,కార్మిక వర్గం రైతాంగం, పేద ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను గుర్తించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ మత రాజకీయాలకు తెరలేపుతూ, అయోధ్య రామ మందిరాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. బీజేపీ చేస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టడంలో భాగంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలందరినీ చైతన్యం చేయ డం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు, (రైతు సంఘాల ఐక్యవేదిక) సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభలు సం యుక్తంగా ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ , పారిశ్రామిక బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జిల్లాల్లో ఉన్న స్కీమ్ వర్కర్లు, ప్రజలు, రైతులు,కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు అందరూ జరిగే అటువంటి గ్రామీణ బందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి, దుంపల రంజిత్ కుమార్, కనికారపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, గోమాత అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు , నగేష్ , సిఐటియు జిల్లా నాయకులు బుచ్చన్న, సమ్మక్క, శోభ రాజేశ్వరి, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 104 మందిపై కేసు నమోదు..**

**రాత్రివేళలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం...నిర్జన ప్రాంతాలలో తనిఖీలు..**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 104 మందిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. కమిషనరేట్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ.. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ....వీధుల్లో సంచరించడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




పెండింగ్ లో వున్న స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ బోధన్ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని చైతన్య ఒకేషనల్ కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ బోధన్ డివిజన్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డివిజన్ కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థుల పట్ల చిన్న చూపు చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయకుండా చిన్నచూపు చూసిందని దీంతో ఎంతో మంది విద్యార్థులను ప్రైవేటు కళాశాల నిర్వాహకులు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఒక ఎంఈఓ నాలుగు మండలాలకు ఇంచార్జిగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను, వర్కర్స్, వాచ్మెన్ పోస్టను భర్తీ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థిని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అద్దె భవనంలో ఉన్న హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చేసి,విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలోని మధుమాలంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ, సమస్యలపై స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి. విద్యార్థి సంఘ నాయకులు గంగాప్రసాద్, శివకుమార్, రాము, అశ్విని, జ్యోతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టంపై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నిఘాత్ సుల్తానా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోధన్ టౌన్ ఎస్ఐ డి. పీటర్ మాట్లాడుతూ షీ టీం మరియు యాంటీ ర్యాగింగ్ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బి శ్రీనివాస్, సహచట్ట పరిరక్షణ కమిటీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ వడ్ల శ్రీనివాస్ చారి, కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష ,బోధన్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ సలీం, ప్రతినిధులు రామకృష్ణ గౌడ్, కళాశాల అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్పిటిసి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం మండల జెడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ శనివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసే స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్ యాదవ్,చిల్లంచర్ల విద్యాసాగర్,కనుక శ్రీనివాస్, పులిచెర్ల ప్రభాకర్,దావుల లింగయ్య,గోపాల్,ఓర్సు వెంకన్న, పుట్టపాక సైదులు,రవీందర్,నవీన్ కుమార్,మండల పరిధిలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ ను అందుకున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం



పుష్పగుచ్చం అందజేస్తున్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు గౌడ్ న్యూ మాంక్స్ కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కియల్మాన్ ఓర్హాన్ ఓఖాన్ చేతుల మీదుగా "యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ వారు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ కి" గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ఆరాటపడే మానస్తత్వంతో చేస్తున్న అనేక ప్రజాసేవ కార్యక్రమాలను గుర్తించి తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ కు గౌరవ డాక్టరేట్ అందజేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఆరాధ్య ఫౌండేషన్ మండల యూత్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, గుంటోజు నాగేంద్ర చారి,అంబటి రాములు,జైపాల్ నాయక్, ప్రసన్నకుమార్, వాసం అభిలాష యాదవ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేరళలో జరిగిన వార్షిక మహాసభలకు డాక్టర్ విశాల్ బృందానికి ఆహ్వానం

**డాక్టర్ విశాల్ బృందానికి ప్రశంస పత్రంతో అభినందనలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలోని ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ బృందానికి కేరళలో జరిగిన వార్షిక మహాసభలకు ఆహ్వానం లభించింది. ఇండియన్ సైకాట్రిక్ సొసైటీ స్థాపించి 75 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా వార్షిక మహాసభలు కేరళ రాష్ట్రం లోని కొచ్చిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పరిశోధనలు గురించి చర్చించారు. ఈ జాతీయ మహాసభలకు ప్రొఫెసర్, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకులకు ఆహ్వానం అందింది. డాక్టర్ విశాల్ ఆకుల బృందం డాక్టర్ అరబింద బ్రహ్మ, డాక్టర్ కిషన్, డాక్టర్ ఫణికాంత్ తెలంగాణ నుంచి పాల్గొన్నారు. ఆన్లైన్ గేమ్లు, ఆన్లైన్ బెట్టింగ్ వల్ల పిల్లలలో, పెద్దలలో ఎలాంటి మానసిక సమస్యలు, ఎలా ఉండాలి, చికిత్స విధానాలు ఎలా ఉ ంటాయి అని యువ వైద్యులకు వివరించారు. ఈ సందర్భంగా సభ నిర్వాహకులు డాక్టర్ విశాల్ బృందాన్ని ప్రశంసా పత్రంతో సత్కరించారు.

## నేషనల్ ఆర్చరీ క్రీడాకారినికి జిల్లా జడ్జ్ సునీత కుంచాల అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ నేషనల్ ఆర్చరీ క్రీడాకారిణి మద్దుల శ్రీనికను జిల్లా జడ్జ్ సునీత కుంచాల అభినందించారు. జాతీయ విలువిద్య క్రీడాకారిణి మద్దుల శ్రీనిక ఇటీవల గుజరాత్ లో జరిగిన జాతీయ స్థాయి విలువిద్య పోటీలలో ఉత్తమ ప్రతిభఅను చాటినందుకు గాను వారి స్వగ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో నిజామబాద్ జిల్లా పేరును విలువిద్యను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మారుమోగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, డిఎల్ఎస్ఏ సెక్రటరీ పద్మావతి, నిజామబాద్ జిల్లా ఖేలో ఇండియా కోచ్ మద్దుల మురళి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-01-24)fF_times of varha main (13-2).qxd 1/21/2024 6:21 AM Page 5



# గోపనపల్లి స్టోన్ క్రషర్లు భూకంపాన్ని తలపించేలా బ్లాస్టింగ్లు





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం గోపాన్ పల్లి గ్రామం లోని కే వై ఎస్ స్టోన్ క్రషర్ లో నిత్యం బాంబుల శబ్దాలతో ఆ సమీప గ్రామాలైన, బిచ్కుంద, గోపన్ పల్లి దద్దరిల్లుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా క్వారీలో బ్లాస్టింగ్లు చేపడుతున్నారు. క్వారీ నిర్వాహకుల ధనదాహానికి సమీప గ్రామాల ప్రజలు బలవుతున్నారు. కంటిమీద కునుకులేకుండా భయంగుప్పిట్లో కాలంగడిపే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం మండలం గోపన్ పల్లి గ్రామ శివారులో కే వై ఎస్ స్టోన్ క్రషర్ నీర్వహిస్తున్నారు. బిచ్కుంద నుండి గోపన్ పల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న క్రషర్లో ఉదయం, సాయంత్రం, అని ఎలాంటి సమయ పాలన, హెచ్చరికలు గాని, లేకుండా బ్లాస్టింగ్చేపడుతున్నరు. నిర్వాహకులు నిబంధనలు పాటించకపోవడం ప్రజలకు శాపంలా మారింది. పగలు రాత్రి అనే తేడా లేకుండా క్వారీలో బాంబ్బాస్టింగ్లు చేపడుతుండడం వలన సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిర్వాహకులు బ్లాస్టింగ్ చేస్తున్న భారీ శబ్దాలకు సమీప గ్రామాలు కంపిస్తున్నాయి. పేలుడు ధాటికి భూకంపం వచ్చిందా అని ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసిన సందర్భాలు లేకపోలేదు ఇక బ్లాస్టింగ్తో దుమ్మూదూళి ఆకాశన్నంటేలా కనుచూపు మేర కప్పేస్తున్నాయి. క్వారీలోని చిన్నచిన్న రాళ్లు కిలోమీటర్ల మేర వరకూ ఎగిరి పడుతూ, పేలుళ్లకు చిన్నచిన్న రాళ్లు ఎగిసి పలువురికి గతంలో గాయాలయ్యాయి. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లో కే వై ఎస్ స్టోన్ క్రషర్ పై గోపన్ పల్లి గ్రామస్తులుఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై అసిస్టెంట్ కలెక్టర్ ముందు నిలదీసేందుకు గోపన్పల్లి గ్రామస్తులు ప్రత్నించగా తల ఓ దారిన పరారైనట్లు గోపన్ పల్లి గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా నిబంధనలు పాటించని కే వై ఎస్ క్రషర్ను మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటం మాడుతున్న కే వై ఎస్ క్రషర్ను మూసివేస్తారా? లేక అధికారులు చోద్యం చూస్తారా? వేచి చూడాల్సిందే.

## స్నేహిడితో అక్రమ సంబంధం..

## భర్తను చంపించిన భార్య



టైమ్స్ అఫ్ వార్త - అందోల్ /మెదక్

మెదక్ జిల్లా అందోల్ మండలంలో గత కొన్ని రోజుల క్రితం మల్లేశం కిడ్నాప్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ కిడ్నాప్ ను పోలీస్ లు చెందించారు. కట్టుకున్న భార్యనే సుపారీ ఇచ్చి హత్య చేపించినట్లు తెలిపారు. మల్లేశం, కల్పన భార్య భర్తలు, కల్పనకు చిన్ననాటి స్నేహితుడు మహేష్ తో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ విషయంలో కుటుంబంలో భార్య భర్త ల మధ్యలో చాలా సార్లు గొడవలు జరిగాయి. అడ్డు గా ఉన్న భర్తను తొలగించుకోవడానికి ప్రియుడు మరో ముగ్గురితో కలిసి హత్య చేయించింది. ఈ కేసులో 5 గురిని అరెస్ట్ చేసినట్లు డి ఎస్ పి రమేష్ కుమార్, పోలీసు సిబ్బంది వెల్లడించారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి:



పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో శనివారం నిర్వహించిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 143 మంది విద్యార్థులకు హాజరు కావలసి ఉండగా 103 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, మండల నాయబ్ తహశీల్దార్ సుమన్ లు ఫ్లయింగ్ స్క్వాడ్ గా పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేలా పట్టణ పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించింది.

## ఉపముఖ్యమంత్రితో సమావేశమైన ఏఐటీయూసీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా గెలుపొందిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణిలో నూతన బొగ్గు గనులను తీసుకురావాలని, అందుకుగాను సింగరేణి యాజమాన్యం బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనే విధంగా యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, కోలిండియాలో కార్మికులకు యాజమాన్యం చెల్లిస్తున్నటువంటి, సింగరేణిలో అధికారులకు పెర్క్స్ పై ఐటీ మినహాయింపు చెల్లిస్తున్న యాజమాన్యం కార్మికుల సైతం చెల్లించే విధంగా చూడాలన్నారు. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు 149 మంది జూనియర్ అసిస్టెంట్లను విధులకు తీసుకోవాలని, తదితర సింగరేణి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు.



సింగరేణి కార్మిక సమస్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కే వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ కు డాక్టరేట్ పట్టా అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి "గౌరవ డాక్టరేట్" ప్రధానం చేసిన యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ భవిష్యత్ తరాల కోసం ఆరాటపడే మనస్తత్వం ఉన్న తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ చేసిన అనేక ప్రజాసేవా కార్యక్రమాలను గుర్తించి శనివారం బేగంపేట మారి గోల్డ్ హోటల్ లో న్యూ మాంక్స్ కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కియల్మాన్ ఓర్హాన్ ఓఖాన్ చేతుల మీదుగా "యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ" వారుతెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. దీనితో తుంగతుర్తి నియోజకవర్గ ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, అంబటి ప్రసన్న, జైపాల్ నాయక్ వివిధ పార్టీ రాజకీయ నాయకులు మేధావులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటింటికి కాషాయం జెండాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని అంతం పల్లి గ్రామంలో ఇంటింటికి కాషాయ జెండాలు అందజేశారు. ఈనెల 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని రాజదండు సభ్యులు కాషాయ జెండాలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిపై కాషాయం జెండా ఎగరాలని వారు సూచించారు. గ్రామంలో ఈనెల 22న శ్రీరాముని ఉత్సవ విగ్రహం ఊరేగిస్తున్నట్లు వారు చెప్పారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.



## సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వాహనాలను ఢీకొన్న తుఫాన్ వాహనం

మూడు బైకులు ఒక కారు ధ్వంసం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తుఫాన్ వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం ఫలితంగా మూడు ద్విచక్ర వాహనాలు ఒక కారు ధ్వంసం కాగా పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హస్తినాపురం డివిజన్ ఊర్మిళ నగర్ కాలనీ కి చెందిన పోరెడ్డి. నరేందర్ రెడ్డి తన సోదరుడు పోరెడ్డి సురేందర్ రెడ్డి తో కలసి తమ రాయల్ ఇన్ ఫీల్డ్ ద్విచక్ర వాహనం(టీఎస్ 07 జేఎఫ్ 0660) పై శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఆఫీసుకు వెళ్తున్నారు. సంతోషిమాత కాలనీ చౌరస్తా వద్ద రెడ్ సిగ్నల్ పడడంతో తమ బైకును నిలిపారు. ఇంతలో వెనుక వైపు నుండి తూఫాన్ వాహనం (ఏపీ 21 టి డబ్ల్యూ 2291) వేగంగా అజాగ్రత్తగా దూసుకు వచ్చి వారి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పోరెడ్డి. నరేందర్ రెడ్డి కుడి మోకాలు ఎడమ కాలికి గాయాలు కాగా సురేందర్ రెడ్డి కి తల వెనుక భాగంలో రక్తస్రావం జరిగింది. వీటితో పాటుగా సిగ్నల్ వద్ద నిలిపి ఉన్న హొండా షైన్ (టీఎస్ 07 ఎఫ్ వై 6039) ఫ్యాషన్ ప్లస్ (ఏపీ 09 బిఎక్స్ 2653) ద్విచక్ర వాహనాలను తుఫాన్ వాహనం ఢీకొట్టడంతో హొండా షైన్ వాహనదారుడు సంగిరెడ్డి శెట్టి కుమార్ తలకు నడుముకు గాయాలు కాగా, ఫ్యాషన్ ప్లస్ వాహనదారుడు రిచర్డ్ ఆంటోనీ ఎడమ కాలుకు గాయాలయ్యాయి. అక్కడే ఉన్న వైట్ కలర్ స్విఫ్ట్ కారు సైతం ధ్వంసం అయింది. ప్రమాదానికి కారణమైన తుఫాన్ వాహనం డ్రైవర్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బాధితుడు పోరెడ్డి నరేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా సెంట్ మైకేల్స్ స్కూల్లో గణిత ఎగ్జిబిషన్- -మేథలెటిక్స్

సృజనాత్మకతకు పదును పెట్టేలా విద్యార్థుల ప్రతిభా నైపుణ్యం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పాఠశాలలో సైన్స్, గణిత ఎగ్జిబిషన్లను నిర్వహించడం విద్యార్థులకు ప్రయోజనకరంగా మారాయి. విద్యార్థులు ఇట్టి ఉత్సవలలో పాల్గొని తమ ప్రతిభా, నైపుణ్యతలను కనపరుచుకుంటారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడం శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఏటా సెంట్ మైకేల్స్ స్కూల్ నిర్వహించే గణితం ఎగ్జిబిషన్ లో విద్యార్థిని, విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శనివారం ఓల్డ్ ఆల్వాల్ పరిధిలోని సెంట్ మైకేల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శీతల్ శర్మ, జి.ఎమ్. సునీల్ కమ్మెట అద్వర్యంలో మెథలెటిక్స్ - మ్యాథ్స్ ఎగ్జిబిషన్ చాల ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నరుల ప్రాజెక్టులు సందర్శకుల అందరిని ఆకర్షించు కున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెదసంఖ్యలో పాఠశాల అధ్యాపకులు, నాలుగు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని కలిసిన ఫతేనగర్ శివాలయం నూతన కార్యవర్గం సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు స్వగృహంలో ఫతే నగర్ శివాలయం హట్స్ నూతన కార్యవర్గం సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నర్సింహులు, సెక్రటరీ కుర్మయ్య, ఉపాధ్యక్షులు కృష్ణ, నర్సింహులు, బీజేపీ నియోజకవర్గ ఓబీసీ కో కన్వీనర్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## డ్రైవర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మోటార్ వెహికల్ ఆక్ట్ 2024 ఎత్తివేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో కుత్బుల్లాపూర్ మండలం ఆటో యూనియన్ సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ అధ్యక్షత వహించగా యూసుఫ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం లారీ ట్రక్,ఆటో డ్రైవర్ల కు నష్టం కలిగించే మోటార్ వెహికల్ ఆక్ట్ 2023 ను తీసుకువచ్చి అనుకోకుండా ప్రమాదం జరిగినా మరణం సంభవిస్తే 10 లక్షలు, 7సంవత్సరాల జైల్ శిక్ష తీసుకురావడం అన్యాయమని ఎవ్వరూ కూడా కావాలని ఆక్సిడెంట్ చేయరని, వెంటనే ఆ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో కార్మికులు మరింత సంఘటితమై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత మహిళ రవాణా వల్ల ఇబ్బందులకు గురవుతున్న ఆటో డ్రైవర్ లకు ప్రత్యామ్నాయ ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని దానికి సీపీఐ గా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, జిల్లా అధ్యక్షుడు స్వామి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రాజకుమార్,కార్యదర్శిగా ఎల్లస్వామి, కోశాధికారి గా కుమార్,గోపి,గౌస్,కృష్ణ,జహంగీర్,పూర్ణచందర్, బాలచందర్ ఎన్నికయ్యారు.

## గణిత టాలెంట్ పరీక్షలో జడ్పీహెచ్ఎస్ అడ్లూర్ ఎల్లారెడ్డి విద్యార్థుల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండల స్థాయిలో జరిగిన గణిత స్థాయి పరీక్షలో అడ్లూర్ ఎల్లారెడ్డి జడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వరుసగా ఆంగ్ల మాధ్యమంలో మొదటి మూడు ర్యాంకులు సాధించారు. మొదటి స్థానంలో శ్రీవన్య, రెండవ స్థానంలో శివాని, మూడో స్థానంలో పూజ నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రశంస పత్రాలతో సత్కరించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

TIMES OF VARTHA (21-01-24)fF_times of varha main (13-2).qxd 1/21/2024 6:21 AM Page 6



# చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**న్యాయ చైతన్య సదస్సులో జిల్లా జడ్జి కె. సునీత**

**పాల్గొన్న కలెక్టర్, పోలీస్ కమిషనర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా జడ్జి కె. సునీత హితవు పలికారు. అప్పుడే తాము ఏ పని చేయవచ్చు, ఏది చేయకూడదు అనే విషయాలు తెలుస్తాయని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సుకు జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ ఎస్. కల్మేశ్వర్ తదితరులు విచ్చేసి ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, పౌరులకు రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. అయితే హక్కులతో పాటు ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సైతం గుర్తెరిగి వాటిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజంలో చక్కటి పరిస్థితులు నెలకొంటాయని, అన్ని రంగాల్లో సత్వర అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ముఖ్యంగా తాము ఏది చేయాలి, ఏది చేయకూడదు అనే విషయాలపై ప్రతి పౌరుడు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అయినందున గ్రామస్థులు కలిసికట్టుగా ఐకమత్యంతో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని హితవు పలికారు. ఈ దిశగా జిల్లాలోని ఆయా ప్రాంతాలలో గ్రామాబివృద్ధి కమిటీలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. అయితే కొన్ని వీడీసీలు అనుసరిస్తున్న తీరుతో చెడ్డపేరు వస్తోందన్నారు. ఎవరైనా సరే చట్టానికి లోబడి పని చేస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని, చట్టాన్ని అతిక్రమించిన సందర్భాలలో చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి వాటికి కఠిన శిక్షలు ఉంటాయనే విష యం తెలుసుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ఎదుటివారిని గౌరవించాలని, ఈ దిశగా పిల్లలకు చిన్ననాటి నుంచే సత్ప్రవర్తనతో మెలిగేలా తల్లిదండ్రులు హితబోధ చేయాలని హితవు పలికారు. తద్వారా వారు బాధ్యతగల పౌరులుగా ఎదిగి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉ ంటారని అన్నారు. ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచితంగానే న్యాయ సేవలు కూడా అందించబడతాయని తెలిపారు.

**గ్రామాభివృద్ధి కమిటీ నిర్ణయాలపై ఇలాంటి అభ్యంతరాలు ఉండవు..**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, గ్రామాల ప్రగతి కోసం, ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ గ్రామాభివృద్ధి కమిటీలు తీసుకునే నిర్ణయాలపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు ఉండవని స్పష్టం చేశారు. ఈ దిశగా కృషి చేసే గ్రామ కమిటీలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. గ్రామ కమిటీల తోడ్పాటుతో అన్ని హంగులను సంతరించుకుని ప్రగతి బాటలో పయనించిన అనేక గ్రామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. అయితే ఇటీవలి కాలంలో పలు గ్రామాభివృద్ధి కమిటీలు బహిష్కరణ వేటు వేస్తున్నాయని, జరిమానాలు విధిస్తున్నాయని కొంతమంది జిల్లా న్యాయస్థానంతో పాటు, హైకోర్టును ఆశ్రయించారని, తమ దృష్టికి కూడా ఈ తరహా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ తరహాలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సమంజసం కాదని, చట్ట ఉల్లంఘన చర్యలు ఎంతమాత్రం హర్షణీయం కాదని హితవు పలికారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, వారి బాగోగుల కోసం గ్రామాభివృద్ధి కమిటీలు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలి తప్ప, ఎవరికివారు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి పద్మావతి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, అదనపు డీసీపీ జయరాం, ఏసీపీ విజయ సారథి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎం.పీ.పీ సారిక, సర్పంచ్ వెంకటేష్, తహసీల్దార్ మాలతీ, ఎంపీడీఓ లక్ష్మణ్, గ్రామస్థులు, గ్రామ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఐ కి రైస్ మిల్లర్‌లు బియ్యం టార్గెట్ నెలాఖరు లోగా పూర్తి చేయాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



పిట్లం మండలం తిమ్మా నగర్, పిట్లం, బిచ్కుంద లోని రైస్ మిల్లుల ను శనివారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లింగ్లో వెనుకబడిన రైస్ మిల్లుల యజమానులు తక్షణమే తమ లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులకు జరిమానాలు విధిస్తామని తెలిపారు. లక్ష్యం పూర్తి చేయని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన మిట్టపల్లి క్రీడాకారిణి శ్రీతిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లాకు చెందిన మెండే స్వీతిక ఎన్నికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు గంగమోహన్ తెలిపారు. ఇటీవల ఆర్మూర్లో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్ 14 బాల బాలికల పోటీలలో జిల్లా బాలుర జట్టులో పురం మనితేజ పాల్గొని కాంస్య పతకం అందుకున్నాడు. బాలికల విభాగంలో మెండే శ్రీతిక పాల్గొని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి టోర్నీ ఛాంపియన్లుగా నిలిచారు. దీంతో ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు ఛత్తీస్గఢ్ రాష్ట్రం కబీర్ దాంలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయిలో రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు మర్కంటి గంగా మోహన్, ఉపాధ్యాయ బృందం రాజశేఖర్, రాఘవేందర్, బాల్ రాజ్, పోశెట్టి, నిరంజన్, శ్రీధరాచార్యులు అభినందించారు.

# అమ్దాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న ఎంపీ అరవింద్..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి





ప్రతీ ఒక్క పేద కుటుంబం ఎన్ని పథకాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా శనివారం బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ అరవింద్ పాల్గొని ఈమేరకు వికసిత్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబం అర్హులేనన్నారు. ప్రజలు తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అనేకమంది లబ్ధి పొందుతున్నారని ప్రతి ఒక్కరూ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పేదలు నిర్మించుకునే ఇంటి కోసం కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలను అందజేస్తుందని, ముద్రలోన్ల ద్వారా చిరువ్యాపారులకు చేయూతనిస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ పథకంఅమలు చేశామన్నారు. ఉజ్వల స్కీం ద్వారా పేదలకు వంట గ్యాస్ కనెక్షన్లు అందజేస్తూ సబ్సిడీని అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు అనేక నిధులను పంపిణీ చేస్తుందని ఈనిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేరిట కార్యక్రమాలు కొనసాగుతున్నా యని అన్నారు. ఒక్క లబ్ధిదారుడు ఎన్ని పథకాలు కైనా దరఖాస్తు చేసుకో వచ్చని అన్ని పథకాలకు అర్హులే అని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగానే బ్యాంకు ఖాతాలను తెరుచుకునే వీలును కల్పించిందని, ఈఖాతాలలో పథకాలకు అర్హులైన వారికి డబ్బులు జమ చేయబడ తాయని తెలిపారు. ఈసందర్బంగా డ్రోన్ ద్వారా ఎరువుల స్ప్రే పై ప్రత్యక్షంగా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, స్టేట్ సెక్రటరీ పల్లె గంగారెడ్డి, ఎంపిఒ సిబిసి ధర్మనాయాక్, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, సర్పంచ్ సిర్ప మంజుల సుదర్శన్, ఉపసర్పంచ్ రాధకృష్ణ, ఎంపిటిసి అంజమ్మ, ఎంపిడిఓ పర్బన్న, ఎమ్మార్వో గంగాధర్, డిఎం అండ్ హెచ్ ఓ సుదర్శణం, డ్యూపిటి డిఎంఅండ్ హెచ్ఓ విద్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బీజేపీ మండల అధ్యక్షులు ఇంద్రకరణ్, మనోహర్, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, బిజెపి సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శిలు, ప్రజాప్రతి నిధులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాలా అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన సర్పంచ్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎంపీ నిధులతో 5లక్షల రూపాయల వ్యయంతో ఎస్సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈమేరకుఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలో శనివారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సర్పంచ్ అలేఖ్య మహేష్ గౌడ్ భూమిపూజ నిర్వహించారు. ఈసందర్బంగా అలేఖ్య మహేష్ గౌడ్ మాట్లాడుతూ...ఎంపీ అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం 5లక్షల రూపాయల ఎంపీ నిధులతో గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఏపార్టీలో తాము ఉన్నా గ్రామ అభివృద్ధి కోసమే పాటుపడతామని పేర్కొన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో దండోరా సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దండోరా దళిత సేవ సంఘం నాయకులు డప్పు పోచయ్య, జంగంఎల్లయ్య, నాగేందర్, రాంకుమార్, ప్రశాంత్, గొర్రె స్వామి, వీరస్వామి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా రిపబ్లిక్ డే కప్ క్రికెట్ టోర్నీ

**నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదు జట్ల మధ్య పోటి**

**ఫైనల్ కు చేరుకున్న గంగ, హరిద్ర జట్లు**



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిపబ్లిక్ డే కప్ క్రికెట్ టోర్నీ రసవత్తరంగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ పోటీలలో భాగంగా ఈ సంవత్సరం జర్నలిస్టులలో పోటీ పెరిగింది. సుమారు 70 మందికి పైగా క్రికెట్ ఆడేందుకు ఆసక్తి కనబరచడంతో వారిని జట్లుగా విభజించారు. ఈ జట్లకు మంజీరా, గంగ, గోదావరి, సరస్వతి, హరిద్ర అనే పేర్లతో నామకరణం చేశారు. అయితే తొలి రోజు జరిగిన మొదటి మ్యాచ్లో గంగ, సరస్వతి జట్లు తెలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన గంగజట్టు నిర్ణీత 12 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. ఇందులో బ్యాట్స్మెన్ రాజ్ కుమార్ 17, దశరథ్ 17, శ్రీకాంత్ గౌడ్ 16, అజ్మత్ ఖాన్ 15 పరుగులు చేశారు. ప్రత్యర్థులైన సరస్వతి బౌలర్లు శ్యామ్ 1, సుభాష్ 2, ఆంజనేయులు 2 వికెట్లను పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సరస్వతి జట్టు నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్లను కోల్పోయి కేవలం 88 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ జట్టులో కిషోర్ గౌడ్ 16, శ్యాంసుందర్ 13, ఆంజనేయులు 12, భాస్కర్ 11, సుభాష్ 10 పరుగులు చేశారు. దీంతో గంగ జట్టు 31 పరుగుల తేడాతో గెలుపొందింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో హరిద్ర, గోదావరి జట్లు తెలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన హరిద్ర జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. జట్టు బ్యాట్స్మెన్ శ్రీనివాస్ 5 బౌండరీలు, ఒక సిక్సర్ తో 37 పరుగులు చేయగా శ్రీనివాసరెడ్డి 3 బౌండరీలతో 23, అశోక్ రెడ్డి ఒక సిక్సర్ తో 21 పరుగులు చేశారు. గోదావరి జట్టు బౌలర్లు పంచ రెడ్డి శ్రీకాంత్ 1, కృష్ణ 2, నగేష్ గౌడ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేసిన గోదావరి జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి 82 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ జట్టులో నాయకత్వం వహించిన శ్రీకాంత్ రెండు బౌండరీలు, ఒక సిక్సర్ తో 18 బంతుల్లో 26 పరుగుల అత్యధిక స్కోరును నమోదు చేయగా మిగతా బ్యాట్స్మెన్లు పరుగులను సాధించలేకపోయారు. హరిద్ర జట్టు బౌలర్లు ప్రత్యర్థులను పరుగులను అదుపు చేయడంలో సఫలీకృతులయ్యారు. ఈ జట్టులో బౌలర్లు అశోక్ రెడ్డి 3, నవీన్ 1, శ్రీనివాస్ 3 వికెట్లు పడగొట్టారు. దీంతో హరిద్ర జట్టు 44 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ కి చేరుకుంది. అనంతరం జరిగిన మూడో మ్యాచ్లో మంజీరా, గంగజట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన మంజీరా జట్టు నిర్ణీత 12 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. బ్యాట్స్మెన్ రాజేష్ 4 బౌండరీలతో 28 పరుగులు చేయగా సంజీవ్ 15 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన గంగ జట్టు ఓపెనింగ్ బ్యాట్స్మెన్ మహమ్మద్ అజ్మత్ ఖాన్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించాడు. మ్యాచ్ ప్రారంభమైన మొదటి బంతి నుంచే బౌండరీలకు తరలిస్తూ విజయం దిశగా విజృంభించాడు. తాను ఎదుర్కొన్న 26 బంతుల్లో 8 బౌండరీలు, ఒక సిక్సర్ తో 53 పరుగులు చేసి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించడమే కాకుండా అజేయంగా నిలవడం గమనార్హం. తనతోపాటు ఓపెనింగ్ ఆర్డర్లో నాన్ స్ట్రైకర్ గా వచ్చిన దశరథ్ ఆరు బంతుల్లో ఆరు పరుగులు చేసి వెనుతిరిగాడు. ఓపెనింగ్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేసిన అజ్మత్ ఖాన్ కు శ్రీకాంత్ నాన్ స్ట్రైకర్ గా భాగస్వామ్యాన్ని అందించాడు. దీంతో గంగ జట్టు 7 ఓవర్ల ఒక బంతిలోనే కేవలం ఒక వికెట్ కోల్పోయి విజయ లక్ష్యాన్ని సునాయాసంగా చేదించింది. ఓపెనింగ్ బ్యాట్స్మెన్ అజ్మత్ ఖాన్ తమ గంగ జట్టును ఒంటి చేత గెలిపించి ఫైనల్ కు చేర్చాడు. అయితే ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్లో గంగ, హరిద్ర జట్లు తెలపడనున్నాయి. ఈ మ్యాచ్ లకు షారుఖ్ ఖాన్, దినేష్ ఎంపైర్లుగా, జయపాల్ స్కోరర్ గా, చింతల గంగదాస్ సుభాష్ వాగ్మారే, ప్రమోద్ గౌడ్ కామెంటేటర్లుగా వ్యవహరించారు.

# 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని హరిజన వాడ బాలికల పాఠశాల లోని పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు తీరును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 913 పోలింగ్ కేంద్రాలలో శని, ఆదివారం నాడు ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నమని అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక క్యాంపు జనవరి 1, 2024 నాటికి 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం 6 ద్వారా వారి దరఖాస్తును బిఎల్ఓ లకు అందించాలన్నారు. బి ఏల్ ఓ ల వద్ద ఫారం 6,7,8 అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఓటరుగా జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపుకు సంబంధిత ఫారాలలో బి. ఎల్. ఓ లకు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జనార్ధన్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం లోపం లేకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



చిన్నారులకు పౌష్టికారం లోపం లేకుండా చూడాలని, రాష్ట్రీయ బాలల స్వస్ట్ వైద్యుడు మనోజ్ తెలిపారు. శనివారం బిక్కనూరు పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులకు బరువు తక్కువ ఉన్న పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత, ఆశా కార్యకర్త సంతోషి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-01-24)fF_times of varha main (13-2).qxd 1/21/2024 6:22 AM Page 7



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసిన పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కను శనివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ ప్రజా భవన్ లో కలిశారు. పంద్రేగుపల్లి వద్ద మున్నేరుపై నిర్మించ తలపెట్టిన చెక్ డాం వల్ల విలువైన భూములతో పాటు రెండు పంటలు పండే పంట భూములు పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. కాలువ కాకుండా మున్నేరుపై మూడు ప్రాంతాల్లో చెక్ డాం ఏర్పాటు చేసి నీరు నిల్వ చేయడం వల్ల పంటలతోపాటు పశుపక్షాదులకు నీటి సమస్య తీరుతుంది అన్నారు. అంతేకాకుండా పందిళ్ళపల్లి నుండి నామవరం, పందిళ్ళపల్లి నుండి మున్నేరు శివాలయం అంజనాపురం నుండి రైల్వే ట్రాక్ వరకు బిటి రోడ్డు నిర్మించాలని కోరారు. గ్రామంలోని అంతర్గత సిసి రోడ్లు, సైడు కాలువలు మంజూరు ,చెరువు తూములను మరమ్మత్తులు చేయించాలని భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డిప్యూటీ సీఎం సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇను కుల్ల నాగసూరారెడ్డి, లింగం రాంబాబు, మేకల తిరుపతి, ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి ,ఇనుకుల్ల సీతారాం రెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కిలారు వెంకటేశ్వర రెడ్డి, కొండపరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్థిక సాయం

టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్



క్రీడల్లో రాణించాలని సంకల్పం, పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనకబడడంతో ఏం చేయాలో తెలియక తికమక పడుతున్న ఒక యువకునికి స్థానిక నాయకుల సహకారంతో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఆర్థిక సాయం అందజేశారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా కు చెందిన మాలోత్ రాహుల్ యువకుడు జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో మరో 36 గంటల్లో క్రీడా మైదానానికి చేరుకోవాల్సి ఉండగా ఆర్థికంగా వెనుకబడి నిస్సయత తో తన కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావుకు సమాచారం అందించారు. ఆయన వెంటనే ఎంపీ బీబీ పాటిల్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంపీ క్రీడాకారులను తీసుకొని హైదరాబాదులోని తన కార్యాలయానికి రావాలని సూచించారు. దీంతో హుటాహుటిన హైదరాబాద్ చేరుకొని ఎంపీని కలిశారు. జాతీయ క్రీడలకు ఎంపికైన మాలోత్ రాహుల్ సన్మానించి పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్రీడల్లో రాణించి కామారెడ్డి జిల్లాతో పాటు తెలంగాణ మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తానాజీ రావు, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావు, నాగిరెడ్డిపేట జడ్పిటిసి మనోహర్ రెడ్డి, సదాశినగర్ టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జిల్లా టిఆర్ఎస్ గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ యువకుని బంధువులు విజయనాయక్, రాజు నాయక్ తదితరులు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్ లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ నగరంలోని రోటరీనగర్ జెడ్పి హైస్కూల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో చేపడతామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ఉదయం 10.00 గంటల నుండి డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ లిస్ట్, ఫారం 6,7,8 లతో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అట్టి కేంద్రానికి వెళ్లి, తమ ఓటు నమోదయి వుందో లేదో చూసుకొని, ఒకవేళ లేకుంటే వెంటనే నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, బి.ఎల్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసులకు సేవా పతకాలు అందజేసిన సైబరాబాద్ సీపీ

### భవిష్యత్తు లో మరిన్ని పతకాలను సాధించాలి

### సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్,





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., చేతులమీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... సేవా పతకాలను అందుకున్న వారిని అభినందించారు. ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి గుర్తింపునిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను ఇస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు, కొత్త సంవత్సరంలో ఈ పతకాలను అందజేస్తుందన్నారు. 2023 సంవత్సరానికి గాను సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో 138 మంది పోలీసు సిబ్బందికి పతకాలు అందచేశామన్నారు. ఇందులో, 58 ఉత్కృష్ట, 80 సేవా పతకాలు అందచేశామన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి ఏడీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని, అవార్డు అందుకున్న వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యుల సహకారం లేనిది విధుల్లో ఉత్తమ పనితీరు కనబర్చడం సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్ సీపీ నారాయణ్ నాయక్, ఐపీఎస్., డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏసీపీలు, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికే బట్టను పరిచయం చేసిన గొప్ప కుటుంబం పద్మశాలీయులు..


### నూతన 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన,పద్మశాలీల చేనేత కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తోంది.. రాష్ట్రంలోని ప్రతి పద్మశాలిని కలిసి చైతన్యం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకార నూతన 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపూజీ స్థాపించిన రాజమొహల్లా పద్మశాలి భవన్ కేంద్రంగా రాష్ట్ర వ్యాప్త కార్యాచరణ ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గం ప్రతి పద్మశాలిని చైతన్యవంతం చేయాలని కోరారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణ ప్రాయంగా పదవికి రాజీనామా చేసిన బహుజన బిడ్డ బాపూజీ 1941 సంవత్సరంలో చేనేత సహకార సంఘాల వ్యవస్థను పటిష్ట పరచారు,బాపూజీ ఆశయ సాధనకోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. సంఘటితంగా పద్మశాలీలు అందరూ కదలాలని పిలుపునిచ్చారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం.. అధ్యక్షులు గంజి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వరప్రసాద్,గౌరవ అధ్యక్షులు మెరువ సత్యనారాయణ,కోశాధికారి చెన్న రాము,ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్,పాలాది ప్రభాకర్, సిలివేరు మహేష్,కుకుడాల ఆంజనేయులు,శ్రీదేవి వైద్య, ముఖ్య సలహాదారులు బొల్లి కృష్ణహరి,పండాల నరసింహులు,సలహాదారులు,చింతకింది విటల్, మోత్కూర్ విజయలక్ష్మి,న్యాయ సలహాదారులు అనిల్ వైద్య,ఆర్థిక సలహాదారులు గంజి సాయికృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె శ్రీనివాస్,పులిజాల శివప్రసాద్,ఆడెపు మల్లేష్,గంజి అనురాధ,సాంస్కృతిక నిర్వాహకులు తిరుమల రఘురామ్,ప్రచార కార్యదర్శి,గడ్డం సురేష్,గద్దె జ్యోతి,తాటి విజయలక్ష్మి కార్యదర్శి కరుణాతం మునిందర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నేపల్లి సాంబశివరావు,గోపాల్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

**డాక్టరేట్ అందకున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన సోషల్ మీడియా మండల ఇంచార్జి రెంటాల కరుణ కుమార్**

## కరెంటు బిల్లులు కట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)..

కిషన్ ఐదేండ్లలో ఏం ఒరగబెట్టారు

సికింద్రాబాద్ నుంచి ఎంపీగా ఎన్నికై కేంద్ర మంత్రి పదవిని చేపట్టిన కిషన్‌రెడ్డి%ా% గత ఐదేండ్ల నుంచి రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ కడితే, కిషన్‌రెడ్డి మాత్రం సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్‌లోని లిఫ్ట్‌లను జాతికి అంకితం చేశారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రిగా ఇదే ఆయన చేసిన అతి పెద్ద పనంటూ విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీని నిలువరించేది, అడ్డుకునేది ముమ్మాటికీ బీఆర్‌ఎస్సేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఆ పార్టీతో తమకు గతంలో పొత్తు లేదు, భవిష్యత్తులోనూ ఉండబోదని స్పష్టం చేశారు.

## బోను సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)..

కంపెనీలు నా దగ్గరున్నాయి. ప్రపంచంతో పోటీపడతానే తప్ప దివాలా తీసిన దద్దమ్మలతో నాకేం పోటీ? వారికి అధికారం పోయినా అహంకారం, బలుపు తగ్గినట్టు లేదు. మేం బ్రిటన్‌కు వచ్చి ఇంతమంది కుటుంబ సభ్యులను కలిశాం. ప్రతి పర్యాటకుడు హైదరాబాద్ రావాలి. అక్కడి పర్యాటక ప్రాంతాలను ఆస్వాదించాలి. ఫొటోలు దిగాలి. థేమ్స్ నది స్ఫూర్తితో మూసీని అభివృద్ధి చేస్తాం..” అని రేవంత్ చెప్పారు. తెలంగాణ శక్తి, వారసత్వ సంపదకు మీరే ప్రచారకులని, రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని లండన్‌లోని ఎన్నారైలను కోరారు. అందరి సలహాలు, సూచనలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతానని చెప్పారు.

### పార్లమెంటు ఎన్నికల్లో చూసుకుందాం

60 ఏళ్లలో 16 మంది సీఎంలు రూ.72 వేల కోట్లు అప్పులు చేస్తే.. గత పదేళ్లలో ఒకే ఒక్క కుటుంబం రూ.ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి ఆ దరిద్రాన్ని మన నెత్తిమీద పెట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేసే దిశలో పనిచేస్తామని చెప్పాం. కానీ అసెంబ్లీ మొదలుపెట్టిన రోజునే.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని బిల్లా, రంగాలు అడిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని, నాయకులను బొక్కబోర్లా పడేసి బొక్కలిరగ్గొట్టినా బుద్ధి రాలేదు. ఇంకా మాట్లాడుతున్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చూసుకుందాం. బిల్లారంగా, చార్లెస్ శోభారాజ్‌లకు సూటిగా సవాల్ విసురుతున్నా. రెండు రోజుల్లో తెలంగాణ గడ్డమీద కాలుపెడతా. ఈ నెల 26వ తేదీ తర్వాత ఇంద్రవెల్లిలో మొదలుపెట్టి తెలంగాణ నలుమూలలా సుడిగాలి పర్యటన చేస్తా. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మీ నిషాన్ (ఆనవాళ్లు) లేకుండా వంద మీటర్ల గొయ్యి తీసి పాతిపెడతా.

## మేడారం జాతరకు మరో రూ.30 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)..

సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఆర్భాటంగా చేపట్టిన ప్రాజెక్టులు, పనులు, వాటి పురోగతి, వారిచ్చిన జీవోలు, అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు, ఉన్న అడ్డంకులు, ఫారెస్టు క్లియరెన్స్‌లు, అవసరమైన భూసేకరణపై అధికారులతో చర్చించామన్నారు. నీటిపారుదల శాఖ, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతి, పేరుకుపోయిన బిల్లుల పరిష్కారంపై ఆరాతీశామన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి దేవాదుల తదితర ప్రాజెక్టుల పనులు పూర్తి కాలేదని, ప్రధాన కాలువల నిర్మాణం పూర్తి చేయకుండానే లక్షలాది ఎకరాలకు సాగునీరిచ్చినట్టు గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకుందని తెలిపారు. మిషన్ భగీరథ పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సైతం తాగునీరందడం లేదని చర్చల్లో తమ దృష్టికి వచ్చినట్టు చెప్పారు. వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించినట్టు తెలిపారు. గత ప్రభుత్వం జారీ చేసిన 59 జీవోతో ప్రభుత్వ భూములు కబ్జా అయ్యాయని, వాటిపై దృష్టి సారించి ఆ భూములు పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజా అవసరాల మేరకు మాస్టర్‌ప్లాన్‌లో సవరణలు చేసి అమలు చేస్తామని ఒక ప్రశ్నకు వివరణనిచ్చారు.

### మూడు నెలల్లో 'కాళోజీ' పూర్తి

కాళోజీ కళాక్షేత్రాన్ని పదేండ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో 3 నెలల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల పునర్విభజన సున్నితమైన అంశమని, ప్రజాభిప్రాయం మేరకే మార్పులుంటాయన్నారు. నాడు వైఎస్ఆర్ నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు తగ్గకుండా కొత్తగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగానే 200 యూనిట్లలోపు వారికి కరెంటు బిల్లులు మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే నెలలో మేడారం జాతర ఉన్న నేపథ్యంలో ఈనెల 30న మేడారం వచ్చి అక్కడ ఏర్పాట్లను పరిశీలించనున్నట్టు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని, ఒక్కో నియోజకవర్గంలో రూ.300 కోట్ల మేరకు శంకుస్థాపనలు చేసి పనులు చేయకుండా వదిలేసిందని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గత బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలో 40 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని విప్ డాక్టర్ రామచంద్రునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించని నాటి మంత్రి కేటీఆర్ ఇప్పుడు సర్పంచ్‌ల బిల్లుల గురించి మాట్లాడడం విడ్డూరమన్నారు. విలేకరుల సమావేశంలో పరకాల, భూపాలపల్లి, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, వర్ధన్నపేట, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినీరెడ్డి, కె.ఆర్ నాగరాజు, డాక్టర్ మురళీనాయక్, ఆయా జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-01-24)fF_times of varha main (13-2).qxd 1/21/2024 6:22 AM Page 8

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-01-2024
8

## వారంపాటు ఈ- ఆఫీస్‌లు పనిచయవు

**25 నుంచి 31 వరకు పాతపద్దతిలోనే సేవలు**

**అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశాలు**

**అమరావతి :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి సచివాలయ శాఖలు, శాఖాధిపతులు, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, రాష్ట్ర యూనిట్లు, జిల్లా ప్రభుత్వ కార్యాలయాల న్నింటిలో ఈ?ఆఫీస్‌లను ప్రస్తుత వెర్షన్ నుంచి కొత్త వెర్షన్‌కు మార్పు చేస్తు న్నారు. అందువల్ల ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ప్రస్తుత పాత వెర్షన్‌లోని ఈ-ఆఫీస్‌లు పనిచేయబోవని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఆరు రోజుల్లో కార్యాలయాల్లో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. కొత్త వెర్షన్ ఈ?ఆఫీస్‌లు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు. అప్పటి వరకు ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎస్ సూచించారు. కొత్త వెర్షన్‌పై ఈ నెల 23, 24 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల వరకు మాస్టర్ శిక్షకులను డెవలప్ చేయనున్నట్లు ఐటీ శాఖ పేర్కొంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మాస్టర్ శిక్షకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపింది. సచివాలయ శాఖలు, శాఖాధిపతుల కార్యాలయాల నుంచి మాస్టర్ శిక్షణకు సిబ్బందిని పంపాలని ఐటీ శాఖ సూచించింది.

## రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

**హనుమాన్ ఆలయంలో తమిళసై శుభ్రత**

**భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి సతీమణి పరిశుభ్రత**



**హైదరాబాద్,జనవరి20 :** అయోధ్య ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఆలయాల శుభ్రత కొనసాగుతోంది. ఇప్పటికే బిజెపి నేతలు ఆలయాలను శుభ్రం చేశారు. తాజాగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తమిళసై ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి,ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. అలాగే పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయాన్ని కిషన్ రెడ్డి సతీమణి శుభ్రం చేశారు. చీపురుపట్టి ఆమె ఊడ్చారు. మోడీ వల్లనే ఇవాళ అయోధ్య ఆలయం సాకారం అయ్యిందని అన్నారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.

## అయోధ్యకు కానుకల వెల్లువ

**అఫ్గాన్ కుబా నది నుంచి నీరు.. కాశ్మీర్ నుంచి కుంకుమపువ్వు**

**అయోధ్య :** అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సమయం దగ్గర పడుతున్న తరుణంలో... రామ మందిరానికి కానుకలు వెల్లువెత్తుతున్నాయి. పొరుగదేశం ఆఫ్ఘనిస్థాన్ నుంచి అయోధ్యకు ఒక ప్రత్యేకమైన కానుకను పంపించారు. ఈ విషయాన్ని విశ్వహిందూ పరిషత్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో ప్రవహించే కుబా నదిలోని నీటిని పంపించారని... ఆ నీటిని కానుకగా స్వీకరించామని తెలిపారు. శ్రీరాముడి అభిషేకం కోసం ఈ నీటిని పంపించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కూడా ప్రత్యేక కానుక వచ్చిందని అలోక్ కుమార్ చెప్పారు. కశ్మీర్ కు చెందిన ముస్లిం సోదరులు, సోదరీమణులు తనను కలిశారని... రామ మందిర నిర్మాణంపై ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన రెండు కిలోల స్వచ్ఛమైన కుంకుమను అందజేశారని అలోక్ కుమార్ చెప్పారు. మన మతాలు వేరైనా... మన పూర్వీకులు ఒకరేనని వారు అన్నారని తెలిపారు. తాము అత్యంత ఎక్కువ అభిమానించే పూర్వీకుల్లో రాముడు ఒకరని కశ్మీర్ నుంచి వచ్చిన వారు తనతో అన్నారని చెప్పారు. తమిళనాడుకు చెందిన చేనేత కార్మికులు ప్రత్యేకంగా తయారు చేసిన పట్టు వస్త్రాలను రామ మందిరానికి పంపించారని తెలిపారు. నేపాల్ నుంచి కూడా కానుకలు వచ్చాయని చెప్పారు. ఈ కానుకలన్నింటినీ తాను రామ జన్మభూమి ట్రస్ట్ కు అందజేస్తానని చెప్పారు. రాముడి కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కానుకలు వస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు. రాముడికి సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. రాముడి పూజలో తాను కూడా కూర్చుంటానని అలోక్ కుమార్ చెప్పారు.

## సిఎం రేవంత్ వ్యాఖ్యలు దారుణం

**విదేశాల్లో రాష్ట్ర పరువు తీసిన రేవంత్**

**మండిపడ్డ బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్**

**హైదరాబాద్,జనవరి :** అబద్దాల పునాదులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. దావోస్‌లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖడిస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల ప్రకటనల్లో కూడా రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. అబద్దానికి, అహంకారానికి నిలువెత్తు రూపం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. లండన్ వెళ్లి తెలంగాణ సీఎం పదవి విలువ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా రేవంత్ మాట్లాడారని విమర్శించారు. కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి దుర్మార్గమైన మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేత మన్నె క్రిశాంక్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులను రూ.57 వేల కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్లకు తీసుకెళ్లామన్నారు. ఐటీ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. లోక్‌సభలో అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అదే అదానీతో రేవంత్ ఎంవోయూలు కుదుర్చుకున్నారని విమర్శించారు. అదానీతో ఢిల్లీలో కాంగ్రెస్ కుస్తీ.. తెలంగాణలో దోస్తీ అన్నట్లు ప్రస్తుం పరిస్థి ఉందని చెప్పారు. రేవంత్ తెలంగాణను అదానీకి తాకట్టు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని కలిసిన తర్వాతే అదానీతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ తొత్తుగా పనిచేస్తున్న అదానీతో రేవంత్ దోస్తీ ఏందని ప్రశ్నించారు. రక్షణ రంగంలో అదానీకి అనుభవం లేదని రాహుల్ గాంధీ అన్నారని, తెలంగాణలో ఆయన డిఫెన్స్ పరిశ్రమలకు రేవంత్ అనుమతులు ఇస్తున్నారని చెప్పారు. దొంగలు దొంగలు దేశాలు పంచుకున్నట్లుగా అదానీ, రేవంత్ దోస్తీ ఉందని విమర్శించారు. అదానీ ప్రతిపాదనలను కేసీఆర్ తిరస్కరించారని గుర్తుచేశారు. గతంలో కేటీఆర్ హయాంలో చేసుకున్న ఒప్పందాలను కూడా ఇప్పుడు చేసుకున్నట్లు చెబుతున్నారని తెలిపారు.

## వరుస సెలవుల ముందు రాజీనామా అస్త్రాలను విసిరిన

# భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు?

**23న అవిశ్వాస కౌన్సిల్ తీర్మానాన్ని అనుమతించిన జిల్లా కలెక్టర్**

**చట్ట విరుద్ధంగా మూడు పని దినాల ముందు రాజీనామా చేయాల్సింది పోయి.. రాజీనామా డ్రామాను తెరలేపిన చైర్మన్, వైస్ చైర్మన్ లు**

**ఏది ఏమైనా అవిశ్వాస తీర్మానం జరిపి తీర్పుతాం.. నెగ్గుతాం..**

**వారిరువురిని పదవుల నుండి దింపుతాం**

**కౌన్సిలర్ల ప్రకటన**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్న బోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలు ఒకవైపు తమ సొంత పార్టీ కౌన్సిలర్లతో వ్యతిరేకత ఎదుర్కొంటూ, ప్రతిపక్షాల కౌన్సిలర్ల మద్ధతుతో భువనగిరి పట్టణ ఆత్మగౌరవ పేరుతో అవిశ్వాస నోటీసును యాదాద్రి జిల్లా కలెక్టర్‌కు అందజేసిన విషయం తెలిసిందే. అయితే వీరు జరిపిన న్యాయపోరాటంలో విఫలం కావడంతో, వినూత్నంగా వ్యూహాత్మకంగా వరుసలు సెలవు దినాల ముందు ఈనెల 23న జరగనున్న అవిశ్వాస గండం నుండి బయటపడేందుకు రాజీనామాల అస్త్రాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి రాజీనామా పత్రాలను అందజేసి వినూత్న అంకానికి తెర లేపారు. కాగా గత నాలుగు సంవత్సరాలుగా భువనగిరి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా కొనసాగుతున్న వీరు స్వపక్షం కౌన్సిలర్ల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్న విషయం కూడా తెలిసిందే. ఇది ఇలా ఉండగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వారికి అండగా ఉంటున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఓటమి పాలు కావడం, ఆయన ఓటమికి పరోక్షంగా వారి ప్రాంతాల నుండి టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించడంలో పూర్తిగా విఫలమయ్యారన్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గ్రహించిన విషయం కూడా తెలిసిందే. అంతేగాక గత పది సంవత్సరాలుగా తన వెంట ఉండి ఎన్నికల సమయంలో నవమాత్రంగా టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు సంపాదించి పెట్టే సత్తా వారిలో లేకపోవడం, ప్రజల్లో పలుకుబడి కలిగిన నాయకత్వ లక్షణాలు కలిగిలేని వారికి అదేవిధంగా రాజకీయ సుదీర్ఘ అనుభవం లేని స్థానికేతరులు, పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులుగా కొనసాగడంతో తన ఓటమికి పరోక్షంగా తాను నమ్మిన నాయకులే కారణమైన విషయం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గ్రహించి కినుకు వహించి ఉన్నారన్న విషయం చర్చకు దారితీసింది. అందుకే వారికి పదవి గండం పొంచి ఉన్న పట్టణ పార్టీ అధ్యక్షుడు, వార్డు కౌన్సిలర్ నామమాత్రంగా అడుగులు వేయడంతో టిఆర్ఎస్ పార్టీ చుక్కాని లేని నావలా తయారైందని పరిశీలకు భావిస్తున్నారు. ఎన్నికల అనంతరం నాటి నుండి ఆ పార్టీ నామమాత్రపు నాయకుల తో కొనసాగుతుందని ఇటువంటి పరిస్థితులలో ఆ పార్టీకి చెందిన మెజార్టీ కి చెందిన మెజార్టీ కౌన్సిలర్లను ఒక తాటిపై ఉంచే నాయకుడు ఎవరని రాజకీయ పరిశీలకు మదన పడుతున్నారు. అంతేగాక కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు మూకుమ్మడి చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మున్సిపల్ చట్టం సూచించిన ఫార్మేట్లో జిల్లా కలెక్టర్ కు అందజేసి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో ఎలాగైనా తమ పదవులను చైర్మన్, వైస్ చైర్మన్లు రక్షించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా రాజీనామాస్త్రాన్ని తేర మీదికి తెచ్చినట్లు పలువురు భావిస్తున్నారు. మున్సిపల్ చట్టం లో పేర్కొన్న విధి విధానాల మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు ఎవరైనా సభ్యుడు తమ పదవి రాజీనామా పత్రాలను మూడు ప్రభుత్వ పనిధినాల ముందు మున్సిపల్ కమీషనర్ కు గాని జిల్లా కలెక్టర్ కు వారు అందజేయాల్సి ఉంది. టిఆర్ఎస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ లు వీరు చట్టపరంగా అందుబాటులో ఉన్న వస్త్రాలను పరిశీలించి ఈనెల 23న జరగబోవు అవిశ్వాస తీర్మానాన్ని వాయిదా వేయించుకునేందుకు తు తూ మంత్రం రాజీనామా లేఖలను మున్సిపల్ కమిషనర్ కు అంద చేయడంలో అంతర్యం ఏంటని తోటి కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ లు వినూత్నంగా ఆడుతున్న రాజీనామా డ్రామాను, తోటి కౌన్సిలర్ల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తాము గత సంవత్సరం కాలంగా చేస్తున్న పోరాటాన్ని వదులుకునే పరిస్థితి లేదని, ఏది ఏమైనా వీరిరువురిని అవిశ్వాస తీర్మానం పెట్టుడు పెట్టుడే, దింపుడు దింపుడేనని అని మెజార్టీ కౌన్సిలర్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం తేదీ దగ్గర పడుతున్న తరుణాన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు క్యాంపు రాజకీయాలకు పాల్పడుతుండగా, తమ మద్దతు లేనిది చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను అటుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాని, ఇటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఆసాధ్యమైన పని అని బిజెపి నాయకత్వం భావిస్తుంది. అంతేగాక ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీకి చెందిన మెజార్టీ కౌన్సిలర్లు, భారతీయ జనతా పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఇప్పటికే పరుదఫాలుగా సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయమైన సమాచారం. అంతేగాక ప్రతిపక్ష పార్టీకి చెందిన చైర్మన్ పదవి ఆశించి కౌన్సిలర్, వారి పార్టీ కౌన్సిలర్ లకు కొంత మొత్తంలో భయానగా అప్పజెప్పినట్లు సమాచారం. భారతీయ జనతా పార్టీ చెందిన సీనియర్ నాయకుడు, రియల్టర్ కౌన్సిలర్ మాత్రం తాము ఆశించే పదవి తమకి ఇవ్వాలని అంతేగాక తాము సూచించే కౌన్సిలర్ కు మాత్రమే చేయాలని బి ఆర్ ఎస్ కు స్పష్టం చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన కుభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీస్సుల కోసం విశ్వ ప్రయత్నాలు కొందరు జరుపుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ కాన్సిలర్ లను ఒక్క తాటిపై తీసుకొచ్చి,తమ అభ్యర్థికి ప్రతిపక్ష కౌన్సిలర్ల మద్దతుతో చైర్మన్ అయ్యే అవకాశాన్ని ఎలా పరిశీలిస్తారో రాజకీయ పరిణితి, అనుభవాన్ని ప్రతీకగా పరిగణించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. అంతేగాక గతంలో కొందరు కౌన్సిలర్ల లకు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా విప్ జారీ చేస్తే బిజెపి కాంగ్రెస్ కు చెందిన కౌన్సిలర్లు వారి పార్టీ సూచించిన అభ్యర్థికే ఓటు వేయాల్సి ఉంటుందనీ చట్టం స్పష్టం చేస్తుంది. ఈ క్రమంలో ఎన్నిక జరిగే సమయాన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంప్రదించి విప్పు ను నియమించాల్సి ఉంటుంది. జారీ చేసేది పత్రాలను ఎన్నికల ప్రిసైడింగ్ అధికారికి, జిల్లా కలెక్టర్ కు విప్ పత్రాలను అందజేయాల్సి ఉంటుంది. ఈ మేరకు కాంగ్రెస్ నాయకత్వం వ్యూహాత్మకంగా ప్రతిష్టమైన చర్యలు చేపట్టకపోతే మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు వారికి దక్కే అవకాశాలు వారైవారు దూరం చేసుకోవాల్సి వస్తుందని పలువురు భావిస్తున్నారు. చెట్టుమీద కూర్చొని అతను కూర్చున్న కొమ్మను నరక్కుంటున్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి కానున్నదని,లేకపోతే పెద్ద ఎత్తున డబ్బుల మాయాజాలంతో కోరం లేక సమావేశాలు వాయిదా పడ నున్నాయో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ బిజెపి అను మూడు కుర్చీల ఆటలో చైర్మన్, వైస్ చైర్మన్ స్వల్ప కాలిక పదవులు ఎవరికి వరించనున్నాయో వేచి చూడాల్సిందే..

## ఇల్లంతకుంట ఆలయంలో బండి కరసేవ

**చీపురుపట్టి ఊడ్చిన బిజెపి ఎంపి**

**హైదరాబాద్,జనవరి :** ఈనెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర పున:ప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో ఆరోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం సంజయ్ చీపురు, పార బట్టి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు దేవాలయాలను శుద్ధి చేస్తున్నామన్నారు. అన్నివర్గాల ప్రజలు దేవుడి అక్షితల కార్యక్రమంలో స్వచ్చందంగా పాల్గొంటున్నారని చెప్పారు. రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు.అయోధ్య అక్షితలు రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా? 'అక్షితల్లో రేషన్ బియ్యం, బాసుమతి బియ్యం, జై శ్రీరాం బియ్యం అనే రకాలు ఉండవు. పవిత్రమైన దేవుడి అక్షితలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు వక్రీకరించడం తగదు. కాంగ్రెస్ నేతలు కోరితే బాసుమతి బియ్యాన్ని పంపించేందుకు సిద్ధంగా ఉన్నాం'అని పేర్కొన్నారు.

## తమిళనాడులో ప్రధాని ఆలయ సందర్శన

**చెన్నై :** ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో పలు ఆలయాలను సందర్శించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ప్రధాని మోదీ పర్యటనలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జనవరి 22న అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు తిరుచిరాపల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆశీర్వాదానికి వచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆండాళ్ అనే గజరాజుకి ప్రధాని మేత తినిపించారు. అనంతరం గజరాజు ప్రధానిని ఆశీర్వదించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని మోదీకి దేవుడి ఆశీర్వాదం లభించిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని కంబరామాయణం శ్లోకాలను విన్నారు. అనంతరం రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## అయోధ్యపై విపక్షాల రాజకీయం ఆపాలి

**మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్**

**హైదరాబాద్,జనవరి :** అయోధ్యను విపక్షాలు రాజకీయం చేస్తున్నాయని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. భారత జాతికి ప్రతిపక్ష పార్టీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 22న సగం రోజు సెలవు ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రజల మనోభావాలను తెలుసుకోవాలన్నారు. 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవప్రదంగా అయోధ్య రాముడికి పంపించే కానుకలను సిద్ధం చేయాలని బీజేపీ నేత సూచించారు.

## చిన్నతనంలో నేనూ ఇంటికోసం కలకన్నాను

**ఒక్కసారిగా ఉద్వేగానికి గురైన ప్రధాని**

**పిఎం ఆవాసయోజన్ ప్రారంభంలో మోడీ**

**22న ఇళ్లల్లో రామజ్యోతిని వెలిగించాలని పిలుపు**

**షోలాపూర్ :** చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఓ ఇల్లు కావాలని ఆలోచించా..కానీ అవకాశం రాలేదు... అంటూ ప్రధాని మోడీ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం మహారాష్ట్రలో పర్యటించారు. షోలాపూర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ పథకం కింద పేద ప్రజలకు ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సొసైటీని ప్రారంభించాం. దీనిపై 2014లో నేను హామీ ఇచ్చా. ఆ వాగ్దానం నెరవేరడం, దాన్ని చూడటానికి రావడం.. ఇవన్నీ పరిపూర్ణ క్షణాలు. ఈ ఇళ్లను చూడగానే బాల్యం గుర్తొచ్చింది. చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తే ఎలా ఉండేదో అని ఆలోచించా అంటూ గద్గద స్వరంతో మాట్లాడారు. కన్నీళ్లను దిగమింగుకుని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం గురించి ఆయన ప్రస్తావించారు. ఆ మహోన్నత ఘట్టాన్ని పురస్కరించుకుని 22వ తేదీన ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో రామజ్యోతి వెలిగించాలని మరోసారి పిలుపునిచ్చారు. శ్రీరాముడి నిజాయతీని మా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంది. మన విలువలు, కట్టుబాట్లను గౌరవించాలని ఆ భగవంతుడు బోధించాడు. అదే బాటలో నడుస్తూ పేదల సంక్షేమం, వారి సాధికారత కోసం మేం పనిచేస్తున్నాం అని ప్రధాని తెలిపారు. ప్రజల కలలే తమ ప్రభుత్వ హామీలని మోదీ అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమ పథకాలు అందరికీ చేరువకాకపోవడంతో 'గరీబీ హఠావో' కేవలం నినాదంగా మిగిలిపోయిందని ప్రతిపక్షాలను విమర్శించారు. తమ పాలనలో చిట్టచివరి వ్యక్తికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## కోనసీమ జిల్లాలో వైకాపాకు గట్టి షాక్

**టిడిపిలో చేరనున్న వాసంశెట్టి సుభాష్**

**అమరావతి :** కోనసీమ జిల్లాలో వైకాపాకు గట్టి షాక్ తగిలింది. అమలాపురానికి చెందిన వైకాపా యువజన నాయుడు, శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ వ్యవస్థాపకుడు వాసంశెట్టి సుభాష్ తెదేపాలో చేరనున్నారు. చంద్రబాబు సమక్షంలో శనివారం 5వేల మందితో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్టు ప్రకటించారు. వైకాపాకు రాజీనామా చేసినట్టు ఇప్పటికే సుభాష్ ప్రకటించారు. మంత్రి విశ్వరూప్, మరికొంత మంది సొంత పార్టీ నేతలే ఇబ్బంది పెట్టారని.. అలాంటి వారికి టికెట్ ఇవ్వొద్దని అగ్రనాయకత్వానికి చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసినట్టు తెలిపారు. జిల్లా పేరు మార్పు విషయంలో జరిగిన అల్లర్ల కేసులో తమ సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066